# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth






సూర్యాపేట | శుక్రవారం | 2-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:61 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

- ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఆహ్వానం
- జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు
- ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

హైదరాబాద్,మే1,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రసంగించనున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై ఈ సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఆచార్యులతో పాటు వివిధ దేశాల నిపుణులు పాల్గొంటారు. భారతదేశ ప్రగతి ప్రస్థానం, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి నమూనాపై కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను పంచుకోనున్నారు. యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటైన ఈ ఫోరమ్, భారతదేశ పురోగతిని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తుంది. కేటీఆర్ అనుభవాలు అంతర్జాతీయ నిపుణులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఫోరమ్ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠి ఆశాభావం వ్యక్తం చేశారు.

## లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే
# కూలిపోయింది

- మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారన్న రేవంత్ రెడ్డి

- వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్య
- ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయమని వెల్లడి
- కేసీఆర్ శాపనార్థాలకు భయపడమన్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే1,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు.సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.15 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాలా తీస్తే, కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎలా సమకూరాయని ఆయన నిలదీశారు. నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్‌ను మూసివేయడాన్ని ఆయన తప్పుపట్టారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందని వివరించారు. ప్రభుత్వానికి ప్రతినెలా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో రూ.6 వేల కోట్లు గత ప్రభుత్వ అప్పుల కిస్తీలకు, మరో రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని తెలిపారు.



## పిరికిపంద దాడులతో గెలిచామని
# భ్రమ పడవద్దు

- ఉగ్రవాదంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక
- పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య
- ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ
- దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం
- ఉగ్రవాదానికి పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదని పునరుద్ఘాటన

"పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు.

## అమరావతిలో ప్రధాని మోదీ సభకు పొంచి ఉన్న
# వానగండం



- ఏపీకి ప్రధాని మోదీ... అమరావతి పనుల పునఃప్రారంభం
- బంగాళాఖాతంలో ఆవర్తనం... కోస్తాకు వర్ష సూచన
- అప్రమత్తమైన అధికారులు... నోడల్ ఆఫీసర్ నేతృత్వంలో సమీక్ష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి అమరావతి పర్యటనకు వర్షం రూపంలో ఆటంకం ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు ప్రధాని రానున్న నేపథ్యంలో, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక అధికారుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్న తరుణంలో, వర్షం ముప్పు పొంచి ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది.బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా ప్రధాని సభ జరగనున్న ప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ నేపథ్యంలో, ప్రధాని సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న వీర పాండ్యన్ ఆధ్వర్యంలో మంత్రులు, ఉన్నతాధికారులు సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు.ముఖ్యంగా, ఇటీవల తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని, భద్రతాపరమైన అంశాలకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. సభా ప్రాంగణంలో వర్షం కురిస్తే తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. వర్షం కారణంగా ప్రజలు ఆందోళనకు గురై, ఒక్కసారిగా కదిలే ప్రయత్నం చేస్తే తొక్కిసలాట వంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. దీనిని నివారించేందుకు ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి, భద్రతా సిబ్బందిని ఎలా అప్రమత్తం చేయాలనే దానిపై సమావేశంలో కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

# పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్...

- పహల్గామ్ ఉగ్రదాడిపై న్యాయ విచారణ కోరిన పిటిషన్ తిరస్కరణ
- ఇది అత్యంత క్లిష్ట సమయం, ఇలాంటి వ్యాజ్యాలు తగవని కోర్టు వ్యాఖ్య
- భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలు వద్దని పిటిషనర్‌కు హితవు
- ఉగ్రవాద ఘటనల విచారణకు న్యాయమూర్తులు నిపుణులు కారని స్పష్టీకరణ
- కోర్టు సూచనతో వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకున్న పిటిషనర్



జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా క్లిష్టమైన సమయమని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌పై కొంత అసహనం వ్యక్తం చేసింది. "దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పౌరులందరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి రావాలి. ఇలాంటి వ్యాజ్యాలు వేసే ముందు వాటి సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలి

## బీసీలకు న్యాయం చేసేందుకే బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోంది

- దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కులగణన ప్రస్తావన లేదని వ్యాఖ్య
- బీసీలను పక్కనపెట్టి ముస్లింలకు కాంగ్రెస్ ప్రాధాన్యమిచ్చిందని ఆరోపణ



ఎడ్లబండి కింద వెళ్లే కుక్క తానే బరువు మోస్తున్నట్లుగా భావిస్తుంటుందని, ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో వాగ్దానాలు తప్ప వాస్తవాలు ఏమీ లేవని అన్నారు. బీసీలకు న్యాయం చేకూర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నేడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ కులగణన ఊసే ఎత్తలేదని, ఇప్పుడు దానిపై రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరంగా ఉందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో సమగ్ర కులగణన జరగలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బీసీలకు మేలు చేస్తుందన్న మండల్ కమిషన్ సిఫార్సులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో పక్కన పెట్టిందని ఆరోపించారు.

## వేగంగా తగ్గుతున్న బంగారం ధరలు..

- దేశీయ మార్కెట్‌లో బంగారం ధరల్లో భారీ తగ్గుదల
- గురువారం 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడిపై రూ.2,180 క్షీణత
- ప్రస్తుత ధర రూ.95,730 (10 గ్రాములకు)బీ గత 10 రోజుల్లో రూ.5 వేల తగ్గుదల
- అంతర్జాతీయ పరిణామాలు, డాలర్ బలోపేతం ధరల తగ్గుదలకు కారణం



ఇటీవలి కాలంలో రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పడుతున్నాయి. ముఖ్యంగా గురువారం ఒక్కరోజే పసిడి ధరల్లో భారీ పతనం నమోదైంది. దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర ఏకంగా రూ.2,180 మేర తగ్గింది. దీంతో ప్రస్తుతం తులం స్వచ్ఛమైన బంగారం ధర రూ.95,730 వద్ద కొనసాగుతోంది. గత పది రోజుల వ్యవధిలో చూసుకుంటే, బంగారం ధర దాదాపు రూ.5,000 వరకు దిగిరావడం గమనార్హం.అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాలే దేశీయంగా ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా–చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం, రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలకు సంకేతాలు వెలువడటం వంటి అంశాలు పసిడిపై ప్రభావం చూపాయని వారు పేర్కొంటున్నారు. దీనికి తోడు డాలర్ విలువ బలపడటంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారానికి గిరాకీ తగ్గిందని, ఫలితంగా వరుసగా రెండో రోజు ధరలు తగ్గాయని వివరిస్తున్నారు.

## ఈటల రాజేందర్‌కు తెలంగాణ
# హైకోర్టులో చుక్కెదురు



బీజేపీ నాయకుడు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన ఒక క్రిమినల్ కేసును రద్దు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది.ఘట్‌కేసర్ మండలం కొర్రెముల ప్రాంతంలోని శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్‌కు చెందిన ఒక సెక్యూరిటీ గార్డుపై ఈటల రాజేందర్ చేయి చేసుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఘటనకు సంబంధించి బాధితుడైన సెక్యూరిటీ గార్డు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోచారం ఐటీ కారిడార్ పోలీసులు గతంలో ఈటలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థిస్తూ ఈటల రాజేందర్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, వాటి ఆధారంగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అందువల్ల, ప్రస్తుత దశలో కేసును కొట్టివేయడం సముచితం కాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్పించిన వాదనలతో ఏకీభవించింది.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం,మే1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి మండల అధ్యక్షులు దౌల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక చేసుకున్నారు.ఐఎన్ టి యు సి మండల అధ్యక్షులు దౌల గణేష్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ల సాధనకై దేశంలో ఐ ఎన్ టి యు సి 1947 సంవత్సరం నుండి మహాత్మా గాంధీ,జవహర్లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,సహకారంతో ఏర్పాటయి నిరంతరం కార్మికుల హక్కుల సాధనకై కార్మిక శ్రేయస్సుకై,ఐ ఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి,నిరంతరం పోరాడుతున్నారు.దేశంలో మూడు కోట్ల సభ్యత్వాలు కలిగిన అతి పెద్ద కార్మిక సంఘం గా నిలబడిందని తద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై కృషి చేస్తూ సాగుతుందని అన్నారు.అనంతరం చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన మెగావాత్ బిక్ష నాయక్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పులమోని శంకర్,ఐఎన్టీయూసీ నాయకులు సిరిపంగి గోపాల్,చెరుకుపల్లి సత్తయ్య,అయితగొని




వెంకటేష్,సిరిపంగి దశరథ,దుర్గం గాలయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నయీమ్ షరీఫ్,చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగావాత్ బిక్ష నాయక్,మండల నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,రాచకొండ రమేష్,బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భిక్ష నాయక్ కి ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం,మే1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా నారాయణపురం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను మండల అధ్యక్షులు దౌల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన భిక్ష నాయకులు,అధ్యక్షులు గణేష్ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పొలమణి శంకర్ సిరిపంగి గోపాల్,దుర్గం గాలయ్య,సిరిప దశరథ,రిపోర్టర్ సింగం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో ఘనంగా మే డే సంబరాలు

ఆలేరు మే 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో 1039వ మేడే సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ జెండాను ఆవిష్కరించి మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికన్ నగరం శ్రీకాకుళం నగరంలో కార్మికులకు 18 గంటలు పని విధానాన్ని రద్దు చేయాలని 8 గంటలు కావాలని పోరాటాలు నడిపి ఆనాడు ప్రభుత్వం బ్రిటిష్ సామ్రాజ్య దేశం గడగడలాడించిన కార్మికులు పోరాటాలలో సాధించడం జరిగింది.ఈ కార్యక్రమము సిపిఐ నాయకులు చౌడబోయిన కనకయ్య,పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,చౌడబోయిన పరశు రాములు,తెడ్డు ఆంజనేయులు,రాజు,గిరబోయి స్వామి,యాట ఉ




పేందర్,ధారవోదయ,పల్లె శీను,బొడ్డు ఆంజనేయులు,సరళ,పూలమ్మ,నాగమణి,నీలమ్మ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేర్ సివిల్ కోర్టు నూతన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్

**- ఘనంగా సన్మానించిన న్యాయవాదులు**

ఆలేరు మే 1 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జూనియర్ సివిల్ కోర్టుకు నూతన జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్.కాగా తాను నిర్మల్ జిల్లా కోర్టు నుంచి బదిలీ పై ఆలేరుకు రావడం జరిగింది.ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ ని ఆలేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు,న్యాయవాదులు జూకంటి రవీందర్,తుంగ హరికృష్ణ,ఎండి.చాంద్ పాషా,రావుల రవీందర్,ఫారునది రవికుమార్,రాజశేఖర్,శివకుమార్,సిద్దులు పుష్పగుచ్ఛం అందజేసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.



# మునుగోడు లో ఘనంగా మేడే దినోత్సవం

మునుగోడు ఏప్రిల్ 01 (నిజం న్యూస్): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూ మిల్లు అమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, మార్కెట్, సెంట్రింగ్, ఆటో, చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల జాతీయ కౌన్సిల్ సభ్యులు జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సురికి చలపతి, పార్టీ మండల కార్యదర్శి చాపల శీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల సహాయ



కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శు లు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, ఎండి జానీ, కురుమూర్తి ముత్తయ్య, ప్రజాసంఘాల నాయకులు దాం కాసిం, వర్రే ముత్తయ్య, బోయపర్తి యాదయ్య, పందుల చిన్న నరసింహ, బిమనపలి స్వామి, గిరి, చిరు వ్యాపారాలు నాయకులు ప్రేమలత, అండాలు, రేణుక, యాట పద్మ, యువజన విద్యార్థి సంఘాల నాయకులు కట్ట దశరథ, పులకరం ఆంజనేయులు, చాపల విప్లవ కుమార్, రమేష్ బొడ్డు వినోద్ తదితరులు పాల్గొన్నారు...

# పలివెల ప్రభుత్వ పాఠశాలలో అభినందన సభ..

మునుగోడు ఏప్రిల్ 01 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని పలివెల లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు మాట్లాడుతూ మునుగోడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరి కంటే ఎక్కువ మార్కులు సాధించి మునుగోడు మండల టాపర్ గా నిలిచిన మా పాఠశాల విద్యార్థిని చెరుకు సాహితి (553) మార్కులతో మొదటి స్థానం, బాసరాజు జెస్సికా(526) రెండవ స్థానం మరియు శ్రీరాముల కీర్తి (503) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు స్వీట్ తినిపించి వారికి అభినందనలు తెలిపారు. మునుగోడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరి కంటే మొదటి స్థానంలో వచ్చినందుకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం సాహితికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పలివెల ఉన్నత పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సబ్జెక్టుకు ఇద్దరు చొప్పున ఉన్నారని ప్రతి విద్యార్థికి అర్థవంతంగా సమర్థవంతంగా ఉత్తమమైన బోధనను బోధిస్తున్నారని అందుకే మునుగోడు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అందరికంటే మా పాఠశాల విద్యార్థులు ముందు స్థానంలో ఉన్నారని అనడానికి ఈ పదవ తరగతి ఫలితాలు నిదర్శనమని వారు అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా పలివెల గ్రామంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి పలివెల లోచదివిన విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన మార్కులను చూసి మన పాఠశాలనే మీ పిల్లల్ని చేర్పించాలని మా ఉపాధ్యాయులు ఇప్పటికే ఎండాకాలం సెలవులు వచ్చినప్పటికీ ఇంటింటి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి మా పాఠశాలలో చేరాలని కోరుతున్నారని ఇప్పటికే వివిధ తరగతుల్లో అడ్మిషన్లు ఇరవై వరకు



వచ్చాయని, ప్రైవేట్ పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలే ముద్దు. ప్రైవేట్ ఫీజుల భారం తగ్గించండి-మన ఊరి బడిలోనే మన పిల్లల్ని చేర్పించండి. అనే నినాదంతో మా ఉపాధ్యాయులు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారని అందుకే ఇప్పర్తి, కచలాపురం మరియు తాళ్ల వెల్లంల గ్రామాల నుండి అనేక మంది విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారని పలివేల గ్రామం ఒక ప్రతిష్టాత్మకమైన చారిత్రాత్మకమైన గ్రామమని ఎప్పటినుండో చైతన్యవంతంగా పేరు పొందిన గ్రామంగా ఉన్నదని ఇక్కడ చదివిన అనేక మంది విద్యార్థులు విదేశాల్లో కూడా మంచి స్థానంలో ఉన్నారని ప్రస్తుతం అదే ఉద్దేశంతో మంచి బోధన చేసే ఉపాధ్యాయులు కూడా ఉన్నారని అందుకోసమే మన గ్రామంలో ఉన్న పిల్లల్ని మనబడి లోనే చేర్పించి మన పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, వెంకటేశ్వర్లు, విలియం రాజ్, లక్ష్మీ నరసయ్య,గేర నరసింహ, లింగమ్మ, రాఘవేంద్ర, పరాజ్ విద్యార్థులు శ్రీజ, శృతి, నేహా, ప్రణవి, రాకేష్, నరేంద్రనాథ్, కారుణ్య పాల్గొన్నారు...

# రాజ్యాంగాన్ని అవమానిస్తే ఊరుకునేది లేదు మొగిలి సునీత రావు

ఆలేరు మే 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన నిర్వహించారు.మొదటగా ఎస్.బి.ఐ బ్యాంక్ దగ్గర ఉన్న జై బాబు జై భీమ్ జై సవిధాన్ కార్యక్రమం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి,గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది.బస్టాండ్ చౌరస్తాలోఎల్పిజి గ్యాస్ ధరలు పెంచినందుకు,నిత్యవసర ధరలు పెంచినందుకు నిరసనగా ఖాళీ సిలిండర్లతో కూరగాయలతో నిత్యవసర వస్తులతోప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తదుపరి అస్సాం సీఎం హేమంత్ విశ్వశర్మ మహిళలపై చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని వెంటనే క్షమాపణ చెప్పాలని సునీత రావు డిమాండ్ చేశారు.తదుపరి జై బాబు..జై భీమ్...జై సవిధాన్ ర్యాలీ నిర్వహిస్తూ ఇంద్ర కాంగ్రెస్ భవనం వరకు చేరుకోవడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తం కమిటీ మెంబర్స్ తో ఎగ్జిక్యూటివ్ రివ్యూ మీటింగ్ నిర్వహించి,మహిళా కాంగ్రెస్ స్టెతన్ కోసం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అందర్నీ గెలిపించే దిశగా పనిచేయాలని మహిళలకు పెద్ద పీట వేయాలని సునీత రావు అన్నారు.జిల్లా కమిటీ



మెంబర్లకు బూతు అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు కృష్ణవేణి,సెక్రెటరీ దివ్య,సెక్రటరీ పావని,జిల్లా ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రెటరీ,సెక్రెటరీ లు,బ్లాక్ ప్రెసిడెంట్స్,మండల ప్రెసిడెంట్స్,టౌన్ ప్రెసిడెంట్స్,మున్సిపల్ ప్రెసిడెంట్స్ రమా,శాఖ అధ్యక్షులు,వార్డ్ అధ్యక్షులు,బూతు కమిటీ మెంబర్స్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు ఏప్రిల్ 01 (నిజం న్యూస్) మునుగోడు మండల కేంద్రంలోని క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునుగోడు శాసనసభ్యులు "శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం మునుగోడు అధికారిక క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి కి సంబంధించిన పోస్టర్ లను విడుదల చేసారు... ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి మరియు వివిధ శాఖల అధికారులు కూడా అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను తీసుకొని పూర్తి కాలం పాటు వాడాలని.క్షయ వ్యాధి లేని నియోజకవర్గం గా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మునుగోడు మెడికల్ ఆఫీసర్ డా. నర్మద, మంగి భాయ్, అజయ్న, సైదులు, ధనమ్మ మరియు



అధికారులు, ప్రజాప్రతినిధి లు తదితరులు పాల్గొన్నారు...

# టాపర్లని అభినందించి గాయత్రి పాఠశాల యాజమాన్యం

వలిగొండ మే 1 (నిజం చెపుతాం)పట్టణ కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోలో 2004 – 2025 వ సంవత్సర 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరోసారి విజయకేతనం ఎగురవేసింది.గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో చదువుతున్న కొల్లోజు ఆదిత్య (549) ,పెద్దింటి జాహ్నవి (547), మార్క జశ్వంత్( 546 ),పైళ్ళ అక్షయ( 5 44), నిష్మిత( 540), ముక్కామల శ్రీ కీర్తన (538 ),మామిడి వైష్ణవి (525),మంగళారపు ఉన్నతి (524 ),సంకబుడ్డి గౌతమి సింధు(520) ,ఫకీరు శ్రీ హర్షవర్ధన్ రెడ్డి (514) ,పెద్దిటిఆనంద్ మోహన్ రెడ్డి (515), రాపోలు మేఘన (507) ,తుమ్మల మణిదీప్ రెడ్డి (507 ),ఎండిసానియా (506),ఎండిసమీర్( 500) 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గాయత్రి హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులను శాలువాతో సన్మానించి ఫీల్డ్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో



గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం తవుటం నరహరి, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, భీమిడి ఆదిరెడ్డి, పాలకుర్ల వెంకటేశం, బిమిడి కవిత, ప్రిన్సిపాల్ పి అనురాధ, టీచర్స్ జె నవీన్ రెడ్డి, ఎన్ రమేష్ ,జి దయాకర్, రెబ్బ మల్లికార్జున్, ఎం సాయి తేజ ,ఎం స్వామి, కె లక్ష్మణ్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాదువెల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే...

**- ప్రభుత్వ విప్ బీర్ల**



యాదగిరిగుట్ట, మే1 (నిజంచెపుతాం)సాదువెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు గ్రామంలోని పలు సమస్యలు,ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి. నిధులు మంజూరు చేస్తారని హామీ ఇచ్చారు. సాదువెల్లి ,రఘునాథపురం బీటీ రోడ్డు రెన్యూవల్,అంగన్వాడీ నూతన భవనం, గౌడ సామాజిక భవనం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తానని తెలిపారు. సాధువెల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని గ్రామస్తులకు ఇలాంటి సమస్య వచ్చినా అన్నా అని పిలిస్తే పది నిమిషాల్లో మీ ముందు ఉ ంటానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామిరెడ్డి, ఉప్పు శ్రీరాములు నాయకులు సుంకే ప్రసాద్,వెంకటేష్ గౌడ్, డొంకెన గణేష్, కమటం బాలరాజ్, డొంకెన శ్రీకాంత్, దుబ్బాసి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్



వలిగొండ మే 1 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన మెరుగు పాపమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏజే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన 5000 వేల రూపాయలను గురువారం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని: డొంకేన నందిని



యాదగిరిగుట్ట, మే1 (నిజంచెపుతాం) చదువుకోవాలనే పట్టుదల ఉండాలే కానీ ఎలాంటి పరిస్థితులైన జయించవచ్చునని నిరూపించింది. విద్యార్థిని డొంకెన నందిని, యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన డొంకెన వెంకటేష్,లతా ల పెద్ద కూతురు నందిని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో చదువుతూ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. పదో తరగతి ఫలితాల్లో నందిని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నందినీకి పాఠశాల యాజమాన్యం, గ్రామానికి చెందిన ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు పేర్కొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




వలిగొండ మే 1 (నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కరీంనగర్ లో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. గురువారం వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి ఉద్యమకారులకు అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉ మ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, ఉ ద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య, కదిరేని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాలల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్,మే 1 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద మే 2న చౌటుప్పల్ డివిజన్ మాల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు డివిజన్ నాయకులు కట్ట శంకరయ్య,ఈసం సోమేశ్వర్,పెరుమల్ల రవి,రాపోలు పవన్, దాసరి నరసింహ,లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.మాలల భవిష్యత్తు కార్యాచరణ పై సమావేశంలో చర్చించనున్నట్లు తెలియజేశారు. సందర్భంగా మండల డివిజన్ కమిటీల ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.మాల మహానాడు గ్రామ మండల ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం




వలిగొండ మే 1 (నిజం చెపుతాం)మండలంలోని వెల్వర్తి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి హాని కలిగించే విధంగా వ్యవహరించినా సహించేది లేదని బిజెపి పార్టీకి, ప్రధాని నరేంద్ర మోడీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ రమేష్ రాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, గర్ష రవి, ఆకుల వెంకన్న, కొండూరు సాయి, సర్పంచ్ బత్తెపు అంజయ్య, మాజీ ఎంపిటి ఎడవల్లి సత్తమ్మ యాదయ్య, కలుకూరి చంద్రయ్య, బూడిద బిక్షపతి, బైరు సైదులు, పిట్టల గణేష్, ఎడవల్లి మల్లేశం, కలుకూరి హరికృష్ణ, మల్లం ఉపేందర్, చెవ్వ నాగరాజు, చెవ్వ వెంకటేశం, పిట్టల లక్ష్మయ్య మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల దీక్షా దినం మే డే







**- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**

చౌటుప్పల్,మే1 (నిజం చెపుతాం): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మరియు సీఐటీయూ చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు చేతుల మీదుగా 10వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల దీక్ష దినం మే డే అని అన్నారు. అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తాం. నయా ఉదారవాద. విధానాలను ప్రతికటిద్దాం అని పిలుపునిచ్చారు. మే డే ను ఒక పండగల కాకుండా దీక్ష దినంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల కార్పొరేట్ మతోన్మాదుల. దోపిడి దాడులు. అణిచివేతలు. వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి,వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నం.కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుబెట్ట చూస్తుందని అన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతోన్మాద. కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ వైశ్యామ్యాలు, దురంకార దోరనులు పెరుగుతున్నాయని అన్నారు.ఇవి కార్మిక వర్గా ఐక్యతకు విశాల కార్మికు ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారీ అనుకూల కార్పొరేట్. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యేకించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,ప్రజల ఆస్తుల ను ప్రవేట్ పరం చేయరాదని. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని. రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించారు. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, దిమూలం నందీశ్వర్,బత్తుల దాసు,మాంద్ర శ్రీను,భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణమోని రాములు,ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ, నాయకులు నెల్లికంటి నరసింహ, బండారు నరసింహ,దండ అరుణ్ కుమార్. గోపగోని లక్ష్మణ్, ఎండి ఖయ్యూం, ఉష్కాగుల శ్రీనివాస్,గోశిక స్వామి,సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల రమేష్,ఎండి రేష్మ, తూర్పునూరు మల్లేశం,కందగట్ల ఆనంద్,చికూరి ఈదయ్య,జాజుల బిక్షపతి,గజ్జల రాజు,గునమోని స్వామి,గంగమ్మ, బావండ్లపల్లి స్వామి,సిహెచ్ పాండు,దాడి సురేందర్ రెడ్డి,బొడ్డు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



చౌటుప్పల్, మే 1(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ ల ఆధ్వర్యంలో "మేడే" ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా, పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు.ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు.ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండు నుండి వలిగొండ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.యూనియన్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జెండాను పాపగల శంకరయ్య ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ మాట్లాడుతూ హమాలి,ఆటో, ట్రాన్స్పోర్ట్,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని,ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్,ఈఎస్ఐ, గ్రాట్యూటీ,బోనస్, పెన్షన్,చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి వలిగొండ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు,ఎస్ ఏ రెహమాన్,బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య,నీళ్ల బిక్షపతి,రండి నరసింహ, కొండూరు వెంకటేష్,బోయ మంకులు,ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, ముప్పిడి నరసింహ,బెడద రమేష్ ,పాప గళ్ళ మల్లేష్,గంగాదేవి రమేష్,బందెల స్వామి, పబ్బురాజు, శ్యామల రవి కుమార్,నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్,బండి రమేష్,ఎస్ కే సలీం,నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి,మే.%శీ%1, (నిజం న్యూస్) గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ శాఖ లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖలో ప్రాజెక్ట్ వారీగా తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు,వాటి నివారణ చర్యల గురించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రతి నెల అంగన్వాడీ సెంటర్ లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసెస్మెంట్ జరిగేలా చూడాలని, ఫాలో అప్ చేయాలని యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ పరిశుభ్రంగా ఉ ండాలన్నారు. బాల్య సంరక్షణ విద్య, ఆక్టివిటీస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవెల్స్ 3 -6 సం లోపు పిల్లలో అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ధనమ్మ, మహబూబాబాద్, గూడూరు,తొర్రూరు,మరిపెడ, డోర్నకల్ సిడిపిఓలు శిరీష, నిలోఫర్ డిసౌజా, కమలా దేవీ, ఎల్లమ్మ, లక్ష్మి పోషణ్ అభియాన్ కోఆర్డేనేటర్ గోపికృష్ణ, సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రావణి, వుమెన్ ఎంపవర్మెంట్ అధికారి మహేశ్వరీ, హబ్ కో ఆర్డీనేటర్ మరియు చైల్డ్ లైన్ కోఆర్డీనేటర్ వీరన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బోర్డు డిర్ యుసిసి...

**- మెంబర్ గా లచ్చిరాం నాయక్.**

గార్ల, మే 01,నిజం న్యూస్, గార్ల మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగస్తులు, యూనియన్ నాయకులు, ఎంపీ బలరాం నాయక్ సన్నిహితులు, జరుపుల లచ్చి రామ్ నాయక్ కు పార్లమెంటు ఎంపీ బలరాం నాయక్ ద్వారా రైల్వే బోర్డులో కమిటీ మెంబర్గా డి ఆర్ యు సి సి, రెండు సంవత్సరాలు అవకాశం లభించినట్లు లెటర్ ద్వారా అధికారికంగా తెలిపారు. ఈ పదవి వలన రైల్వే ప్రయాణికుల సమస్యలు, రైల్వేస్టేషన్లో అభివృద్ధి కొరకు కృషి చేయుటకు, ఎంతో ఉపయోగంగా ఉ ంటుందని, ముఖ్యంగా జన్మనిచ్చిన గార్ల రైల్వే స్టేషన్ ఇతర స్టేషన్ ల కొరకు ప్రయాణికుల సౌకర్యాల కొరకు కృషి చేస్తానని, లచ్చిరాం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెంబరు గా పదవి సుమారు రెండు సంవత్సరంల వరకు కొనసాగుతుంది. గార్ల మండలానికి రైల్వే బోర్డు మెంబర్గా ఎన్నికైనందుకు గార్ల మండల ప్రముఖులు పెద్దలు గిరిజన నాయకులు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి





**- మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు)మే1 నిజం చెపుతాం న్యూస్ .ములుగు జిల్లా బ్యూరో:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిక్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారు.అనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్,ఎం పి ఓ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల పోరాటాలకు దిక్సూచి మేడే

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 1 ( నిజం న్యూస్) శ్రమజీవుల పోరాటాలకు దిక్సూచిగా మేడే చిరస్థాయిగా నిలుస్తుందని శ్రమజీవులను దోచుకునే దోపిడి పాలకవర్గ , వినాశకర విధానాలకు వ్యతిరేకంగా , ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దార పు రమేష్ పిలుపునిచ్చారు .ప్రపంచ కార్మిక పర్వదినం అయినటువంటి మేడే ఉత్సవాలలో భాగంగా నర్సంపేట పట్టణంలో కారల్ మార్క్స్ కాలనీ , జ్యోతిబసు నగర్ కాలనీలో జిల్లా కార్యదర్శి పెద్దార పు రమేష్ జెండా ఎగరవేసి మాట్లాడారు .నర్సంపేట పార్టీ కార్యాలయం ఆవరణలో డివిజన్ కార్యదర్శి కామ్రే ఎండి రాజాసాహెబ్ , మాదన్నపేట ,నాగుర్లపల్లి గ్రామాల్లో డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , అంగడి సెంటర్ లోని ఓంకార్ విగ్రహం వద్ద రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపూరావు , నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐసిటియు జెండాను జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ అరుణ పతాకాలను ఎగరవేశారు .నర్సంపేట మండలంలో రాజ పల్లె , మహేశ్వర , గార్లగడ్డ తండా , రాజుపేట గ్రామాల్లో మేడే ను జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కే శెట్టి సదానందం అనుమాల రమేష్ , సిరిబొమ్మల భాస్కర్ , దొమ్మాటి మల్లయ్య ,కందికొండ సాంబయ్య క ర్నె సాంబయ్య , కేశెట్టి శ్రీనివాస్ , వక్కల రాజమౌళిఆకుల రాజేందర్ గుర్రం రవి , సిరిబొమ్మల భాస్కర్ ,పాటిబండ్ల హరిబాబు ,ఉప్పుల పద్మ ఉప్పుల వీరస్వామి , కుమారస్వామి ,జవాజి చంద్రమౌళి పాల్గొన్నారు .



# మహబుబాబాద్ జిల్లా విద్యార్థులు మొదటిస్థానంలో విజయదుందుబి

మహబూబాద్ జిల్లా ప్రతినిధి మే 1( నిజం న్యూస్ )ఇటివల విడుదలైన 10 వతరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రా 33 జిల్లాలో మహబుబాబాద్ జిల్లా విద్యార్థులు మొదటిస్థానంలో విజయదుందుబి మొగించినందుకు మహబుబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత కుమార్ ఐఏఎస్ – డీఈవో శ్రవీందర్ రెడ్డి , ఉమ్మడి వరంగల్ ఆర్ సి ఓ మోతే రాజ్ కుమార్ డిసిఒ సుజాత హర్షం వ్యక్తపరుస్తున్నారు. జిల్లాలో ని బాలురు, బాలికలు మొత్తం 8184 మంది విద్యార్థులు పరీక్షరాయగా 8126 మంది ఉత్తీర్ణులయ్యారని 99.29 శాతంతో మహబుబాబాద్ జిల్లా మొదటిస్థానంలో నిలిచింది – అలాగే జిల్లాలోని ఐదు బీ సి వెల్ఫేర్ (మహాత్మజ్యోతి బాపూలే) గురుకులాలలోని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినందుకు గర్వపడుతున్నాం .ఇందుకు కృషి చేసిన గురుకుల ప్రిన్సిపల్స్, టీచర్సకు విద్యార్థులకు అభినందనలు. వారిలో గుమ్మడూర్ కే.భానుతేజు (579) పెద్దవంగర (బి) జశ్వంత్ (576) దంతాల పల్లి (బి) ధనుష్ (573) మరిపెడ(జి) 18. వర్ష (568) గుమ్మడూర్ (జి) జి. దివ్య (567) మార్కులు సాదించారని తెలిపారు.




# భళా..విద్యార్థులు..! ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 1(నిజం న్యూస్) నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు. తాళ్లపల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బోరగాని మనస్విని 528, ఎండీ. చాందిని 527, బీ రుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పీ రమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు. పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రఘుపతి, వెంకటయ్య, పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురళీధర్, సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలి

**- సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి లి**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 1 (నిజం న్యూస్) మేడే సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మరియు గ్రామాలలో చెన్నారావుపేట , పాపయ్యపేట, ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం, ఎర్ర జెండలు ఆవిష్కరణల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ..లి చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డు విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ , చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి, సిఐటియు నాయకులు అబ్బదాసి అశోక్ , కాట స్వామి , లచ్చక్క, రామక్క, సాంబయ్య, ఎల్ల స్వామి, సరిత, మమత, యశోద, రాజ్యలక్ష్మి, సప్న, వెంకటమ్మ, యాకయ్య, శ్రీను, రాజు, భాస్కర్, సుధాకర్, చెరలు, సరోజన, కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# వేసవి సెలవులు మంజూరిపై అంగన్వాడీ టీచర్ల హర్షం

**- టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా సన్మానం**

ఏటూరునాగారం(ములుగు) మే 1 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు మే 1వ తేది నుండి వేసవి సెలవులు ప్రకటించింది. సెలవుల్లో చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా గుడ్లు సరుకులు సరఫరా జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులను మంజూరు చేసి టేక్ హోమ్ రేషన్ అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ ( టీఎన్జీవోస్ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత మరియు టీచర్లు టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ శ్రీ పోలురాజు ఆధ్వర్యంలో గురువారం రోజున మంత్రి శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల మొక్క అందజేసి పూలదండ మరియు టోపీతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య మరియు అంగన్వాడి టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు

**- నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ**

ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్. ఏటూర్ నాగారం నిజం న్యూస్ మే 1మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారూ.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ . ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ శాఖ వారీ ఆధ్వర్యంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజా శ్రేయస్సు కోసం. నిత్యం ప్రతిరోజు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ద్వేయంగా గ్రామసభల ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ సేవలను అందిస్తూ కృషి చేయడం జరుగుతుంది. రామన్నగూడెం గ్రామంలో సైడు కాలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి మేడం మాట్లాడి దగ్గరుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరడంతో. గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి జరిగి నీరు వృధాగా పోతుంది. పక్కన సైడ్ కాల్వలు ఉండడంతో త్రాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో. సంబంధిత అధికారూలతో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా మరమ్మత్తు పనులు చేపట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామంలో సత్వర సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు.వర్షాకాలం రావడంతో కరకట్ట కొట్టుకుపోయి గోదావరి వరద నీరు గ్రామాల్లోకి చేరి గ్రామం నీట మునుగుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో తమకు గోదారి ముప్పు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్య ను విన్నవించారుకరకట్ట వల్ల గోదావరి ముప్పు గ్రామంలోకి వరద నీరు చేరడం గ్రామం నీట మునగడం. సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకొని వెళ్లి పోలీస్ శాఖ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు .ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.పనులు పూర్తి అయ్యేంతవరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న పోలీస్ శాఖ సేవలు అభినందనీయమని ప్రజలు పోలీసుల సేవలను కొనియాడుతున్నారు. గ్రామ సభలు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి,మే.%శీ%1, (నిజం న్యూస్)గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ శాఖ లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖలో ప్రాజెక్ట్ వారీగా తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు,వాటి నివారణ చర్యల గురించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రతి నెల అంగన్వాడీ సెంటర్ లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసెస్మెంట్ జరిగేలా చూడాలని, ఫాలో అప్ చేయాలని యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ పరిశుభ్రంగా ఉండాలన్నారు. బాల్య సంరక్షణ విద్య, ఆక్టివిటీస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవెల్స్ 3 -6 సం లోపు పిల్లలో అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ధనమ్మ, మహబూబాబాద్, గూడూరు,తొర్రూరు,మరిపెడ, డోర్నకల్ సిడిపిఓలు శిరీష, నిలోఫర్ డిసౌజా, కమలా దేవీ, ఎల్లమ్మ, లక్ష్మి పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ గోపికృష్ణ, సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రావణి, వుమెన్ ఎంపవర్మెంట్ అధికారి మహేశ్వరీ, హబ్ కో ఆర్డినేటర్ మరియు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ వీరన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మే డే చరిత్రలో అత్యంత కీలకమైన సంఘటన సిపిఎం మండల అధ్యక్షులు వేల్పుల రవి

వేలేరు మే 1(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం ,ఇచ్చుల్లపల్లి, వేలేరు మండల కేంద్రంలో, భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు )ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం మండల బాధ్యులు వేల్పుల రవి, ఎర్రజెండాను ఎగరవేశారు.సిపిఎం మండల అధ్యక్షులు వేల్పుల రవి మాట్లాడుతూ,ప్రపంచమంతా భూమి నలుమూలల ప్రజలు దేశాలు మతాలు భాషలకు అతీతంగా ఘనంగా జరుపుకునే రోజు మేడే ,నాడు కారల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులారా! ఏకంకండి. నేడు ప్రపంచంలో నలుమూలల ప్రతిధ్వనిస్తోంది. మేడే చరిత్రలో అత్యంత కీలకమైన సంఘటన1886 న ,అమెరికాలోని చిగాగోలో హే మార్కెట్ ఉదంతం కార్మికులను మనుషులుగా గుర్తించి ఎనిమిది గంటలు పని నినాదం తో పోరాడి అమరులైన కార్మికుల రక్తంతో తడిచిన ఎర్ర చొక్కా ఎర్రజెండాగా మారిందిప్రపంచంలోని కార్మికులు భవన నిర్మాణం నుండి అంతరిక్షంలోకి వెళ్లే రాకెట్లు కంప్యూటర్లు తయారు చేసే కార్మికుల దగ్గర నుండి ప్రతి ఒక్కరూ సుత్తిని ఉపయోగిస్తారు , వ్యవసాయ రంగంలో రైతు ,కూలీ సాధారణ ప్రజల వాడే పనిముట్లు కొడవలి ,ఎర్ర జెండాపై సుత్తి కొడవలి కలిగిన జెండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం రైతులు కూలీల ఐక్యతకు చిహ్నంగా నిలిచింది అందుకే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాను ఎగరవేసి కార్మిక కర్షక ఐక్యత ప్రపంచవ్యాప్తంగా వర్ధిల్లాలని నినదిస్తూ మేడేని ఘనంగా జరుపుకుంటున్నాం. కార్మిక రైతు కూలీల ఐక్యతతో ఏర్పాటయ్యే ప్రభుత్వాలు కోసం కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయని.



కార్మికుల ఐక్యత ను విచ్ఛిన్నం చేసి తమ ముందు కట్టు బానిసలుగా, తమ హక్కుల కోసం అడుక్కోవాలి తప్ప పోరాటం చేయవద్దని పెట్టుబడిదారీ వర్గం పార్టీలు నిత్యం ప్రయత్నిస్తున్నాయి. కార్మిక కర్షక వర్గ ఐక్యత ప్రపంచ అభివృద్ధి మానవాళి అభివృద్ధికి ఏకైక మార్గమని సమస్యలకు పరిష్కారమని మే డే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాణాల సుధాకర్, జోగు శంకర్ గడ్డమీ శ్రీనివాస్ ,కన్నారం హమాలి సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు నూనె రమేష్,సందబోయిన వెంకన్న, కనకం రాజయ్య,మోతే యాకోబు, పాలడుగు రవి వేముల ప్రసాద్,క్రాంతి కుమార్, కే లక్ష్మీ మహంకాళి సమ్మక్కవి నవరత్న మదనమ్మ ఉపాధి హామీ కార్మికులు భవనిర్మాణ సంఘము తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులగూడెం గ్రామం కొమ్మాలమ్మ గుడికి శంకుస్థాపన

**- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దానసరి సీతక్క**
**- ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం గుడి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశాం..**

గోవిందరావుపేట ప్రతినిధి మే 1 (నిజం చెపుతాం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండల మొద్దులగూడెం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఇచ్చిన హామీ మేరకు కొమ్మాలమ్మ గుడి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు




వెంకటకృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# వేసవిలో డయాబెటిస్ నియంత్రణకు చిట్కాలు...

శరీరానికి నీరు అందించండి (%డ్ఖు్ఎ ుఎుతీఞ్వుస%): వేసవిలో ఆరోగ్యంగా ఉండటానికి హైడ్రేషన్ అత్యంత ముఖ్యం. రోజంతా తరచుగా మంచి నీరు తాగుతూ ఉండాలి. ఎక్కడికి వెళ్లినా వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవడం మంచిది. చక్కెర కలిపిన శీతల పానీయాలు, పండ్ల రసాలు, సోడాలకు దూరంగా ఉండాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి.షుగర్ లెవెల్స్ పర్యవేక్షణ (%వీశీఅఱశీతీ దీశ్రీశీశీస ూబస్త్రaతీ%): వేసవి కాలంలో వాతావరణం, మీ శారీరక శ్రమ చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకోవడానికి, ఎప్పటికప్పుడు బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను పరీక్షించుకోవాలి. ఇది మీ ఆహారం, జీవనశైలిలో అవసరమైన మార్పులు చేసుకోవడానికి సహాయపడుతుంది.

# శారీరక వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ



**- మంత్రి దనసరి సీతక్క...**
**- వైకల్యం శరీరానికి మాత్రమే మనసుకు కాదు...**
**- వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలి...**

గోవిందరావుపేట ప్రతినిధి మే 01(నిజం చెబుతాం)గోవిందరావుపేట మండల కేంద్రంలో సి.డి.పి.ఓ. శిరీష ఆధ్వర్యంలో వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి శారీరక వికలాంగులు అయిన బాలాజీనగర్ గ్రామానికి చెందిన భూక్యా శిల్ప మరియు ఎల్బి నగర్ గ్రామానికి చెందిన కబ్బక లక్ష్మయ్య కు బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటు గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల త్యాగాల సాక్షిగా ముందుకు సాగాలి

4 లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం..బయ్యారం:మే. 01.నిజం చెపుతాం )139 మేడే సందర్భంగా బయ్యారం మండలంలోని విజయలక్ష్మి వెంకటేశ్వర పూర్ణ, మాత వైష్ణవి, సాంబశివ, టైల్ ఫ్యాక్టరీలలో మేడే కార్యక్రమాలు నిర్వహించాము. ఈ మేడే కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ (%×ఖీఖ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్ పాల్గొని మాట్లాడుతూ.... 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలోని హే మార్కెట్లో కార్మికులకు పనిగంటలు తగ్గించాలని రోజుకి 8 గంటల పని దినం కోసం వేలాది మంది కార్మికులు రోడ్ల మీదికి వచ్చి శాంతియుతంగా ఆందోళన జరుపుతుంటే ఆనాటి ప్రభుత్వం కార్మికులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం జరిగింది. ఈ కాల్పులలో అనేక మంది కార్మికులు మరణించారు. మరణించిన కార్మికుల రక్త తర్పణతో ఏర్పడింది ఈ మేడే జెండా అని అన్నారు. కనుక చికాగో అమరవీరుల త్యాగాల సాక్షిగా యావత్ కార్మికులతో ముందుకు వెళ్లాలని అయినా అన్నారు. అలాగే భారతదేశంలో అధికారంలోకొచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయాన్ని చేసే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం




ఆధీనంలో ఉన్న 44 కార్మికుల చట్టాలను సవరించి 4 కోడ్ లుగా చేసి యావత్ దేశ కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందని అన్నారు. ఈ కార్మిక చట్టాల సవరణ వల్ల కార్మికులు హక్కులు కోల్పోవడం ఏ కాకుండా కార్పొరేట్ శక్తులకు బడ వ్యాపారస్తులకు అనుకూలంగా వారికి ఊడిగం చేసే విధంగా ఈ కార్మిక కేంద్ర ప్రభుత్వం చేసిందని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం చేసిన కార్మిక చట్టాల సవరణను రద్దు చేయాలని ఈ సవరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య లింగ్య, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, సత్తిబాబు, శంకర్, వాసం శ్రీరాములు, స్వరూప, ప్రసాదు, కోటయ్య, పాష, ఆదినారాయణ, రాజు, సంక్రు, బాసట దుర్గ, తదితరులు పాల్గొన్నారు..

# సిఐటియు, సిపిఎం అధ్వర్యంలో గార్ల లో ఘనంగా మేడే ఉత్సవాలు.



గార్ల, మే 01 , నిజం న్యూస్, సిఐటియు,సిపిఎం అధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను గార్లలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ పురవీధులలో ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరల ను ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. పలు సెంటర్ లలో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అక్రమంగా తీసుక వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, నాయకులు కె.ఈశ్వర్ లింగం, యం.సుందర్ కుమార్, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, ఎ.వీరాస్వామి, .గోవింద్,బి.అప్పిరెడ్డి,ఎల్లయ్య, ఎ.రామకృష్ణ,నాగరాజు, రామకృష్ణ, మోహన్, సుజాత, ఉమావతి,సత్యం, మౌలానా, నరసింహారావు,మల్లయ్య మేస్త్రి లు,వివిధ రంగాల కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు







**- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) మే1 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానోఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టాపర్ గా నిలిచిన విశ్వశాంతి స్కూల్



గార్ల, మే 01, నిజం న్యూస్బ్యీ గార్ల మండల పరిధిలో మొత్తంలో టాపర్గా పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయ విద్యార్థులు ఉత్తమ గ్రేడ్లతో ప్రతిభ చాటి, మండలంలో స్కూల్ టాపర్ గా విద్యార్థులు నిలిపినట్లు స్కూల్ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తెలిపారు. వీరితోపాటు యజమాన్య బాధ్యులు, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, సిబ్బంది, స్కూలుకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన విద్యార్థులకు, మరియు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. షేక్ ఖాజిం తౌసిఫ్, (580/600) తోకల,గీతిక (575/600)పంజాల, స్నిగ్ధ శ్రీ(564/600) పాఠశాలలో మొత్తం విద్యార్థులు 35 మంది, మొత్తం 100% ఉత్తీర్ణత సాధించినందుకు స్కూలుకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ విధంగా విద్యలో అభివృద్ధి కొరకు కృషి చేస్తామని యజమాన్యం తెలిపారు.

# అక్రమ మట్టి తరలింపు మాటున.. ఇనుపరాయి తరలిస్తున్నారా...?

**- చర్యలకు వెనుకాడేది ఎందుకు.. ఎవరిని కాపాడతానికి..?**
**-ఇనుపరాయి లీజు భూములలో అక్రమ మట్టిదందా...అందుకేనా..?**
**-అక్రమ మట్టి తవ్వకం దారుల వద్ద పాత ఎన్ఓసీ లట...!**
**-గత ఇనుప రాయి లీజు భూములలో.. -అధికారులు మట్టి అనుమతి ఎలా ఇచ్చారు..?**
**-నిగ్గు తేల్చేది ఎప్పుడు...నిజాలు బయట పడేది ఎన్నడూ...**
**-అందరూ అధికారులే...చర్యలేవి..?**





బయ్యారం:మే. 01.(నిజం చెపుతాం)మండలంలో గత కొన్ని నెలలుగా కొంతమంది అక్రమార్కులు ఇనుపరాయి గుట్ట పరిసర ప్రాంతాలలోని చెరువులను,కుంటలను ఆసరా చేసుకొని ఆ ప్రాంతాలలో ఉన్న ఇనుపరాయిని అక్రమ మట్టి తవ్వకాల ముసుగులలో తరలిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ మధ్యకాలంలో అక్రమ మట్టి తవ్వకాలపై మండలంలో కుంటలు, చెరువులు తదితర ప్రాంతాలలో మట్టి దొంగలు అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్నట్లు మీడియా కథనాలు,సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా,సంబంధిత అధికారులకు మాత్రం చీమ కుట్టినట్టు కూడా లేకపోవడంలో ఆంతర్యం ఏమిటని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు.గతంలో సోలెంవారికుంట సమీప భూమి బయ్యారం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 202 లోని భూములలో ఇనుపరాయి లీజుదారుల 2004,2007 నుండి 2025,సంవత్సరం వరకు లీజు అనుమతులు పొంది,2007 నుండి 2009 సం,,వరకు మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతంలో గతంలో లీజు దారులు ఇనుప రాయి లారీల్లో ఆంధ్ర ప్రాంతంలోని జగ్గయ్య పేటకు జోరుగా ఇనుప రాయి తరిలించారు.కొంతమంది మట్టిని ఆసరా చేసుకుని అదే ప్రాంతంలో మట్టి చాటున ఇనుపరాయి తరలిస్తున్నారా అనే సందేహాలు పలువురు చర్చించుకుంటున్నారు.అనుమానాలు నివృత్తి చేయవలసిన,అక్రమాలకు అడ్డుకట్ట వేయవలసిన అధికారులు ఒకరి శాఖ మీద మరొక శాఖకు మీరే చర్యలు తీసుకోవాలని నోటీసులూ ఇచ్చుకుంటూ కాలం వెళ్లబుచ్చుతూ ఉన్నారు.సోలెంవారికుంట మట్టి దొంగలు జెసిబిలు,ట్రాక్టర్లు,మినీ లారీల సహాయంతో ఇనుపరాయిని,బయట ప్రాంతాలకు తరలించారా..అనే సందేహాలు నెలకొంటున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి వెనుక ఇనుపరాయి అక్రమ రవాణా చేశారా..లేదా..అనేది అధికారులు నోరు మెదిపితే కానీ అసలు విషయం తేటతెల్లం అయ్యేటట్లు లేదు.మట్టి దొంగల మట్టి అక్రమ రవాణాపై నేరుగా జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు మాత్రం రెవిన్యూ వారు ఇరిగేషన్,మైనింగ్ శాఖలు అంటూ ఇరిగేషన్ వారు రెవిన్యూ అంటూ,ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడంతో అసలు విషయం పక్కకు పడి ఇనుపరాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.దీనిపై పూర్తిస్థాయి సమగ్ర సర్వే చేసి సోలెంవారికుంట సమీపంలో గతంలో ఇనుపరాయి లీజులు ఉన్నాయా..ఒకవేళ ఉంటే సంబంధిత రెవిన్యూ అధికారులు,అదే ప్రాంతంలో మట్టితోలకాలపై ఎలా ఎన్ ఓ సి ఎలా ఇస్తారని పలువురు పలు రకాలుగా ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలు విషయం బయట పెట్టాలని, అక్రమ మట్టిదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేనియెడల పలు రాజకీయ పార్టీ నాయకులు, స్థానికుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కాకముందే, అధికారులు మౌనం వీడి చర్యలకు ఉపక్రమించాలని పలువురు కోరుతున్నారు.దీనిపై బయ్యారం తహశీల్దార్ బి.విజయను వివరణ కోరగా ఈ మట్టి తవ్వకాలు మీడియా ద్వారా మా దృష్టికి వచ్చింది.దీనిపై సంబంధిత శాఖలు అయినా ఇరిగేషన్, మైనింగ్,అధికారులకు లేఖలు పంపినాము.అవి రాగేనే చర్యలు తీసుకుంటాం.ఎవరికి మండలంలో మట్టి తోలకాలపై అనుమతులు ఇవ్వలేదనీ అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం,మే 1,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోరాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.స్థానిక సుల్తాన్ నగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అనర్హులకు సైతం పింఛన్లు మంజూరు చేసి,అర్హులకు మాత్రం మంజూరు చేయలేదని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మాట తప్పదని,ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు ఇస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ,బందరు టిడిపి అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,పలువురు టిడిపి నాయకులు, జెనసేనా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మే డే వేడుకలు

**- కార్మికుల శ్రమకు తగిన వేతనం మంజూరు కై పోరాటానికి సిద్ధం కండి.**
**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.**

కాకినాడ, మే 1 (నిజం ప్రతినిధి):కాకినాడ లో కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఉదయం 5 గంటల నుండి ప్రారంభమయ్యే అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శితోకల ప్రసాద్ తెలియజేశారు. కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద ఏఐటియుసి నగర కార్యదర్శి టి .అన్నవరం అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘాలు, మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలుఘనంగా జరిగింది. ఏఐటీయూసీ జెండాను ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఎస్. అచ్యుతాపురం అంబేద్కర్ స్టాచ్యువద్ద న్యాయవాది టీ. ముసలయ్య (ముఖేష్) కార్మికుల జండాను ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.స్వామి బాబు, కే.మోహన్ రావు ల ఆధ్వర్యంలో జరిగిన మేడే ఆవిష్కరణ జెండాను ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కీర్ల కృష్ణారావు ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్%డ% ఎంప్లాయిస్ సెక్యూరిటీ గార్డ్ వర్కస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు: రామయ్య, అనిల్, ఆధ్వర్యంలో జరిగిన జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు: బొబ్బిలి శ్రీనివాసరావు, తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన జెండాను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కిర్లకృష్ణారావు ఆవిష్కరణ చేశారు. ఏపీఎస్పీ రాయుడు పాలెంలో ది. కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణను ఏఐటియుసి నగర కార్యదర్శి టి. అన్నవరం ఆవిష్కరణ చేశారు. శారదా దేవి గుడి వద్దనున్న ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ శేఖర్ అధ్యక్షతన జరిగిన జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనాలు 35 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల శ్రమకు తగిన ఫలితంగా వేతనం మంజూరు కై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని, పోరాడితే పోయేదేమీ లేదని బానిస సంకెళ్ల తప్పని వారు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పాత మున్సిపల్



కార్యాలయం వద్ద నుండి ప్రదర్శన ప్రారంభమై ఆనందభారతి గ్రౌండ్, రామకృష్ణారావు పేట, హీరో హెూండా షోరూం, మెయిన్ రోడ్, ఎల్ఐసి, కల్పనా సెంటర్ మీదుగా కార్యాలయం వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఏఐటియుసి ఆధ్వర్యంలో నడకుదురు, తిమ్మాపురం, వాకలపూడీ, జన చైతన్య లేఔట్, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు తదితర ప్రాంతాల్లో జండా ఆవిష్కరణ ఘనంగా జరిగాయని ప్రసాద్ అన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం అన్నిచోట్ల మేడే కేకులను కట్ చేస్తూ కార్మికులకు తినిపిస్తూ స్వీట్లు పంపిణీ చేసుకోవడం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, బొబ్బిలి సత్యనారాయణ, వనచర్ల వీరభద్రరావు ,ఈశ్వరరావు, శ్రీను, జన పల్లి అప్పన్న, సత్యనారాయణ, మధు, జాన్ బాబు, శంకర్, కుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు నరసింహారావు, మునేశ్వరరావు,నాయకులు అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల మేడే 139వ దినోత్సవం ఘనంగా....

**- కాకినాడ రూరల్ లో బైక్ ర్యాలీ, సిఐటియు జెండాలు ఆవిష్కరణలు....**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే1:- ప్రపంచ కార్మికుల దినోత్సవం కాకినాడ రూరల్ మండలం వలస పాకల కేంద్రంగా పారిశ్రామిక ప్రాంతంలో మేడే దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. వలస పాకల సుందరయ్య కాలనీ సిఐటియు కార్యాలయం నుండి వలసపాకల సెంటర్, పంచాయితీ, బీసీ కాలనీ, రమణయ్యపేట, వాకలపూడి, సూర్యారావుపేట, తమ్మవరం, తిమ్మాపురం, పండూరు, పెనుమర్తి, సర్పవరం గ్రామలలో, పారిశ్రామిక ప్రాంతంలో రిలయన్స్ పరిశ్రమ, ఓఎన్జిసి కార్యాలయం , ప్యారి సుగర్, ఎన్ ఎఫ్ సి ఎల్ పరిశ్రమ సెంటర్లో కార్మికులు బైక్ ర్యాలీగా వెళ్లి సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ 1886 మే 1 తేదీన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని అమెరికా చికాగో నగరం లో పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమ్మెలో మూడున్నర లక్షల మంది కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. కార్మికుల ఐక్యతను చూడలేని అమెరికన్ ప్రభుత్వం, పెట్టుబడిదారి వర్గం అత్యంత దారుణంగా కార్మికుల సమ్మెపై దాడి చేసింది. ఈ దాడిలో కార్మిక నాయకులైన పార్సన్, స్థిన్, ఫిషర్, ఎంగిల్స్ రక్తపు మడుగులో మరణించారన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం మే1 తేదీన హక్కుల కోసం పోరాడే రోజుగా జరుపుకుంటున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు కార్మికులను కట్టు బానిసలు చేయాలని చూస్తుందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలందరూ ఇంటికే పరిమితం అయితే మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తుంది అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ అమలయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కు కనీస వేతనం అడిగే హక్కు కోల్పోతారు అన్నారు. ఇప్పటికే కార్పొరేట్ సంస్థలు రోజుకి 8 గంటలు కాదు 10 గంటలు,12 గంటలు పని చేయాలని ప్రకటన చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను కాపాడాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ మండలం నాయకులు అంబటి రామకృష్ణ, ఆత్మూరి వి. కృష్ణాజీ, కార్యకర్తలు పంతాడి నూకరాజు, అంగడి శీను, సంగీతరావు, దుర్గాప్రసాద్, దడాల ఆదర్శ కార్తిక్, రాంబాబు, సింహాద్రి, సాల్మన్ రాజ్, గోవిందు, సురేష్, రామకృష్ణ, నూకరాజు, రాము, రాజేశ్వరి, దేవి, సింహాద్రి, రవి, రమణారెడ్డి, వెంకటరమణ, నాగేశ్వరరావు అంగన్వాడి, ఆశ, పంచాయతీ, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్జీఎన్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఇంచార్జిగా పంజా బాలరాజు




తంగళ్లపల్లి మే1 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి గా తంగళ్లపల్లి మండలానికి చెందిన పి. బాలరాజుని మానవ హక్కుల సంఘం, అవినీతి నిరోధక సంఘం జాతీయ అధ్యక్షులు దేవానంద నాయుడు, నేషనల్ సెక్రటరీ శ్రీనివాస్ లు నియమించడం జరిగింది. ఈ సంధర్భంగా బాలరాజు తన నియమాకానికి సహకారించిన హ్యూమాన్ రైట్స్ అధికారులకు ధాన్యవాధాలు తేలిపారు.పంజా బాలరాజు

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి అభినందనలు తెలిపిన మాజీ జెడ్పిటిసి



ఎల్లారెడ్డిపేట, మే1 (నిజం చెపుతాం) పదో తరగతి ఫలితాల్లో 555 మార్కులు సాధించి సత్తా చాటిన విద్యార్థికి అభినందనలు తెలిపి స్వీట్ తినిపించిన మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందాటి రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే, ఆనాడు మాజీ మంత్రి కేటీఆర్ మందాటి రాజు ఇంటికి వచ్చిన రోజున తన పిల్లలను చదువుల విషయం పైన పూర్తి బాధ్యత తనదేనని చెప్పినప్పటికీ స్కూల్ ఫీజు తనే కట్టి చదివించడం జరిగింది. కావున మందాటి రాజు కుమారుడు మందాటి సాకేష్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యను అభ్యసిస్తుండగా పదవ తరగతి ఫలితాల్లో 555 మార్కులు సాధించగా గురువారం మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టపడి చదివి మీ తల్లిదండ్రుల కల నెరవేర్చాలని తనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు అందే సుభాష్, మందాటి రాము యాదవ్, అందే బాలయ్య, బంటి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశం, రాజు, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ పదవి విరమణ



తంగళ్లపల్లి, మే1, (నిజం చెపుతాం) జిల్లెళ్ల సెక్టార్ మీటింగ్ లో అంగన్వాడీ టీచర్ 65 సంవత్సరాలు నిండి పదవి విరమణ అవుతున్న సారంపల్లి అంగన్వాడీ టీచర్ ను డి డబ్ల్యూ ఓ లక్ష్మీరాజం చిరు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోసిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ సుస్మిత, డీహబ్ కో ఆర్డినేటర్ రోజా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇతరులకు మేలు చేయాలనే నిరంతర ప్రయత్నం అతనిలో దాగి ఉన్న రహస్యం



కరీంనగర్ మే 1(నిజం చెపుతాం ) ఎవరైనా బాధల్లో ఉన్నారంటే చాలు ఆయన వెంటనే పెద్దమనసు చేసుకొని స్పందిస్తారు. బాధితులు,కేవలం మాటల సహాయమే కాదు .చేతల సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడు.ఆపద అంటే సరే పద అంటూ ఆర్తులకు అండగానిలుస్తున్నారు.ఎవరికైనా కష్టం వచ్చిందని తెలిస్తే చాలు కన్నీరు కారుస్తూ కూర్చోకుండా చేయిచేయి కలిపి ఆ కష్టానికే కన్నీరు తెప్పిస్తున్నాడు గాలిపేల్లి కుమార్ చెప్పాలంటే అతను లోకానికి మేలు చేసే ఉత్తముడు.పరులకు ఉపకారము చేసే సత్త్వగుణ సంపన్నుడు.పరుల బాధలు తన బాధలుగా తలచి సహాయ సహకారాలందించే సుగుణము తనలో ఉన్నది. మానవతతో సహాయం అందిస్తారు. నేనున్నానంటూ కొండంత భరోసాను, ధైర్యాన్ని ఇస్తున్నాడు. పరుల కష్టానికి చలించిచెక్కుచెదరని స్వచ్ఛతి మనసుతోఐక్యత నిండిన భావంతోసమతా మమతల విలువలతో మానవత్వాన్ని చాటుతున్నాడు..దయార్థ హృదయుడు..మనిషిలో మానవత్వం చనిపోయిందని అనుకుంటున్నా వేళ. మానవత్వం చిగురింపజేస్తున్న గొప్ప వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒక సారి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తూ చేయిస్తూ ఎన్నో ప్రాణాలు బ్రతికించడంలో తన వంతు ప్రయత్నం చేస్తున్నాడు గాలిపెల్లి కుమార్

# ఆ ఆరు కుటుంబాల వారికి వైసీపీతో ముప్పు...

**- మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి హయాంలో ఎన్నో అక్రమాలు**

**- అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ పెదపూడి నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ మే 1:- పెదపూడి మండలం దోమాడ గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు పక్కన ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి వైసీపీ నేతలతో ముప్పు ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గతంలో వైసీపీ హయాంలో అనపర్తి నియోజకవర్గంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని అవన్నీ అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హయాంలోనేనని చెప్పుకొచ్చారు. గురువారం కాకినాడలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి తనపై చేస్తున్న ఆరోపణలపై స్పందించి జవాబిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2021లో దోమాడలో నాలుగున్నర ఎకరాలు గోవిందరాజులు, రాహుల్ రెడ్డి అనే ఇరువురు లేఔట్ చేశారన్నారు. దీనికి అనుమతులు ఇచ్చి 45 సెంట్లు సామాజిక స్థలంగానూ నాలుగు లక్షల ఫీజు రుడాకు చెల్లించారన్నారు. అప్పటి ఎమ్మెల్యే నిరాశ్రయులైన ఐదు కుటుంబాల వారికి పట్టాలిచ్చారని చెప్పారు. గత నాలుగు నెలలుగా తనకేమీ తెలియకుండా ఆ బాధితులతో రహస్య సమావేశంలు నిర్వహించి ఆ బాధితులను తన స్వార్థానికి వినియోగించుకున్నారన్నారు. లేఔట్ యజమానులకు సూర్యనారాయణ రెడ్డికి బెడిసి కొట్టడంతో ఆ ఇళ్ళను కూల్చేందుకు ఆయనే కారణమయ్యారన్నారు. అలాగే ఆ లేఔట్లో ఎవరూ స్థలం కొనవద్దని ప్రచారం చేసిన సంగతిని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సూర్య నారాయణ రెడ్డి హయాంలో ఎన్నో అక్రమాలు జరిగాయని కర్రి అరుణకుమారి, కోటిపల్లి కామాక్షి, పంపన ఆనందరావు ఆత్మహత్యలకు దమ్ము శివయ్య ఆత్మహత్యాయత్నంకు ఆయన, అతని అనుచరులే కారణమన్నారు. నిరాశయులైన ఐదు కుటుంబాల వారు తనని ఎప్పుడు కలవలేదని కలిస్తే వారికి తప్పక న్యాయం చేస్తానని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డికి మతి భ్రమించి సంబంధం లేని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారని నల్లమిల్లి వ్యాఖ్యానించారు. వైసీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దోమాడలో జరిగిన సంఘటనపై తన గురించి అనవసర వ్యాఖ్యలు చేశారని చెప్పారు. చెల్లుబోయిన రాజానగరంలో నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్నారని ఈ విషయంపై పూర్తి వివరాలు త్వరలోనే



బహిర్గతం చేస్తానని చెప్పారు. పేద ప్రజలను ఆదుకోవాల్సిన వైద్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ రెడ్డి కరోనా సమయంలో ఎన్నో అక్రమాలు చేయడమే కాకుండా రోగులకు అధిక ధరలకు మందులను అమ్ముకున్నారన్నారు. తన పైన అక్రమాలు గురించి తప్పుడు ఆరోపణలు చేస్తున్న సూర్య నారాయణ రెడ్డితో బహిరంగ చర్చకు వచ్చేందుకు తాను సిద్ధమని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, నాయకులు యెనిమిరెడ్డి మాల కొండయ్య, దత్తుడు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

# పదవ తరగతి మండల టాపరులుగా నిలిచిన విద్యార్థి విద్యార్థులను అభినందించిన- కలెక్టర్ శన్మోహన్ సింగిలి

కాకినాడ, మే 1 (నిజం ప్రతినిధి): పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయ సూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సేట్, మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు. గరువారం మధ్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షలలో 600 మార్కుల సాధించి స్టేట్ టాపర్ గా నిలిచిన భాష్యం హైస్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజలి, మండల టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగా హాజరై తమ ప్రతిభ, పట్టుదలలతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాలువాలు కప్పి అభినందించి, 10 వేల రూపాయల నగదు, ప్రేరణాత్మక పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పదవ తరగతి పరీక్ష ముఖ్యమైన తొలి అంకమని, పదవ తరగతిలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయం జీవితంలో సమున్నత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో అందుకోవడానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. చిన్నపుడు టెన్త్ పరీక్షలో తాను జిల్లా టాపర్ గా నిలిచిన సందర్భాన్ని అయన గుర్తు చేసుకున్నారు. అలాగే టాపర్లు , వారి తల్లిదండ్రులు అందరితో ఆయన ఆత్మీయంగా మాట్లాడుతూ టాపర్లు అందరూ ఇదే స్పూర్తితో తాము ఎంచుకున్న కోర్సులలో రాణించి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తాము చదువుకోలేక పోయినా, పేదరికంలో ఉన్నా తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయినా నిబ్బరంతో చదివి టాపర్ గా నిలిచిన విద్యార్థినికి అండగా నిలుస్తామని ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని భరోసా నింపారు. ముఖాముఖిలో ఒక విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించి ప్రైవేట్ స్కూల్ లో చదివించిన తమ కుమారుడి కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివించిన తమ కూతురు మంచి ర్యాంకు వచ్చిందని తెలియజేయగా, ప్రభుత్వ స్కూళ్లు పట్ల అపనమ్మకాన్ని తల్లిదండ్రులు వీడాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 9,108 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్ లో పాస్ అవడం ముదావహమని, ఇది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ భోధనా ప్రమాణాలకు దర్పణం పడుతోందన్నారు. 600 లకు 600 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలిచిన యాళ్ల నేహాంజలిని, ఆమె తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉన్నత



విద్యలో మరింత రాణించాలని కోరారు. అనంతరం టెన్త్ తరువాత తమ ఆశక్తి కనగుణంమైన కెరీర్ ఎంపిక గురించి, త్రిబుల్ ఐటి, ఎంపిసి, బైపిసి తదితర కోర్సులు గురించి విద్యాశాఖ అధికారులు టాపర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జె. మనీషా, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, కాకినాడ, పెద్దాపురం , డిప్యూటీ డిఈఓలు ఎన్.వెంకటేశ్వరరావు, ఐ.ప్రభాకరశర్మ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాజశేఖర్, డిసిఈబి సెక్రటరీ యం.వెంకటేశ్వరరావు, యంఈఓలు, హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హమాలి కార్మిక సంఘ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట "మేడే" పతాకావిష్కరణ

**- పొలాస నరేందర్, గౌరవ అధ్యక్షులు మండల హమాలి కార్మిక సంఘం,వేములవాడ.**

**- నిరుపేద కార్మికులకు ఉపాధి, నివేశ స్థలాలను, ఇందిరమ్మ ఇళ్లను, పెన్షన్లను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని కోరారు.**

వేములవాడ మే 1 (నిజం చెపుతాం)139 ఏండ్ల "మేడే" అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభ సందర్భంగా వేములవాడ పట్టణంలోని రెండవ బై - పాస్ రోడ్డులోని మండల హమాలి కార్మిక కార్యాలయం ఎదుట మండల కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు.పతాకావిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో కార్మికులనిద్దేశించి పొలాస నరేందర్ మాట్లాడుతూ, అమెరికాలోని చికాగో పట్టణంలో కార్మికులు 18 గంటల పనిధినాన్ని వ్యతిరేకిస్తూ,8 గంటల పని కావాలని జరిపిన ప్రదర్శనపై అమెరికన్ పోలీసులు జరిపిన కాల్పుల్లో 8 మంది కార్మికులు బలైనారని,చికాగో కార్మికులు ఉద్యమించిన రోజున అంతర్జాతీయ "మేడే " దినోత్సవాన్ని కార్మికులు జరుపుకోవడం జరుగుతుందని, సంఘటిత,అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన చట్టాలు చట్టబద్ధంగా,సంపూర్ణంగా శాస్త్రీయంగా,పటిష్టవంతంగా అమలు జరగడం లేదని ,నిబంధనల ప్రకారం 5 ఏండ్ల కొకసారి సవరణ జరగాల్సి ఉన్న కార్మికుల చట్టాలను సవరణ చేయకుండా పాత చట్టాలనే అమలు చేస్తున్నారని, పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి కొత్త చట్టాలను చట్టపరంగా,శాస్త్రీయంగా,సంపూర్ణంగా అమలు చేసి సంఘటిత, అసంఘటితరంగ కార్మికులకు న్యాయం చేయాలని మండల హమాలీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నరేందర్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. 5 ఏండ్ల కొకసారి తప్పని సరిగా కనీస వేతన సవరణను ఖరారు చేయాలని కార్మిక చట్టాల్లో ఉన్నప్పటికీ కొత్త చట్టాలను ఏర్పాటు చేయకుండా , ప్రభుత్వాలు పాత చట్టాలనే అమలు చేస్తూ కాలయాపన చేయడం చాల బాధాకరమని నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.పెరుగుతున్న జీవన ప్రమాణాలు,మార్కెట్లో రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు,విద్య,వైద్యం అత్యంత కీలకం కావడం అవి ఖరీదు కావడం తో సంఘటిత,అసంఘటితరంగ కార్మికులు చాలీ చాలని కూలీలతో,వేతనాలతో దుర్భర జీవనాన్ని సాగిస్తున్నారని నరేందర్ మనోవేదన చెందారు.రెక్కలు ముక్కలు చేసుకొని,ఎంత శ్రమ పడినప్పటికీ,శ్రమను చెమటగా మార్చినప్పటికి మంచి జీవనాన్ని సాగించలేక పోతున్నారని,వారి పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యను,వైద్యాన్ని అందించలేక పోతున్నారని కార్మికులు నిరాశ నిస్పృహకు లొనౌతున్నారని




,వెంటనే పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి,కొత్త చట్టాలను అమలు చేయాలని,అలాగే నిరుపేద కార్మికులకు ఉపాధి,నివేశ స్థలాలను,ఇందిరమ్మ ఇండ్లను,పెన్షన్లను తక్షణమే మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు.మేడే" పతాకావిష్కరణ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గజ్జెల శేఖర్,ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య సంఘ నాయకులు లింగాపురం పోచమల్లు, బేగిని కిషన్,ఎల్పుల ఎల్లయ్య,బొడ్డు శేఖర్,చంద్రగిరి నందయ్య,గుండం దాసు,అంగులూరి గుణ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, మే 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.



# బిల్లు ఉన్నందున కన్స్యూమర్ యాక్ట్ మేలు చేసింది..

**- బిల్లు ఉన్నందున ఎక్స్ఛేంజ్ ద్వారా న్యూ కూలర్ వచ్చింది.**
**- ప్రతి ఒక్కరూ ప్రశ్నించడం నేర్చుకోవాలి**
**- డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం)మంచిర్యాల సంధ్య అప్లైయన్స్ షాప్ లో మధ్యవర్తిత్వం న్యాయ వ్యవస్థలో ఎంతో మేలు చేస్తుంది మార్చి 19న వేడిమి తట్టుకోలేక ఒక షాపులో 2400/ కూలర్ పర్చేజ్ చేయడం జరిగింది. అది ఒక నెల లోపే ఫ్యాన్ విరిగిపోయి సౌండ్ తో మోటర్ కాలిపోయింది.ఆ షాప్ యజమాని కన్స్యూమర్ కు రెస్పాన్స్ ఇవ్వలేదు. బిల్లు ఉన్నందున కన్స్యూమర్ కమిషన్ మీడిటర్ డి గోపాల్ నారాయణ నీ బిల్లుతో సంప్రదించారు.ఆ షాప్ యజమానితో లోకల్ కూలర్స్ సేల్ చేయడం ద్వారా ఇంట్లో కరెంటు బల్బులు ప్లగ్గులు మోటర్ కాలిపోయి నష్టం జరుగుతుంది. కన్స్యూమర్ యాక్ట్ మేలు చేసింది. మీడియేటర్ గోపాల్ నారాయణ ఫోన్ ద్వారా మధ్యవర్తితం చేసి సెటిల్ చేయడం జరిగింది.కనుక ఐఎస్ఐ మార్క్ ఉన్న కూలర్స్ నే షాప్ వారు అమ్మాలి. వినియోగదారులు కూడా ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న కూలర్స్ నే కొనాలి అని తెలియజేస్తూ బిల్లు తప్పక తీసుకోవాలి అని తెలియజేశారు.బిల్లు ఉన్నందున ఎక్స్ఛేంజ్ కూలర్ ఇప్పించడం జరిగింది. ఈ విధమైన ప్రశ్నించే తత్వం కంప్లైంట్ చేసే తత్వం వినియోదారుడు చైతన్యం వచ్చినందుకు కొత్త కూలర్ షాప్ వాడి దగ్గర ఇప్పించడం జరిగింది. లబ్ధిదారుడు కన్స్యూమర్ కు ధన్యవాదముతెలియజేశారూ.

# పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మదర్స్ ల్యాప్ విద్యార్థులు

**- విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం)పదవ తరగతి పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి చరిత్ర సృష్టించారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కే.సింధుశ్రీ 600కు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి అనే విద్యార్థి 538,అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విద్యార్థులను శాలువతో సన్మానించి విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోని సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించి ఆశీర్వదించారు

# సన్న రకం వడ్లతో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం)గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లర్లు మిల్లు అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యాసంగి సీజన్లో సన్నవడ్లతో పాటు కొంతమంది రైతులు దొడ్డు వడ్లు సైతం పండించారని ఇది దాదాపు జిల్లాలో దాదాపు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందన్నారు. అందువల్ల సన్న వడ్లతో పాటు ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు 60 శాతం దొడ్డు రకం, 40 శాతం సన్న రకం వడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాం లోడ్ ను త్వరగా దించుకొని లారీలను తిరిగి పంపించాలని ఆదేశించారు. ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయి ఉన్న మిల్లర్లు 25% బ్యాంక్ గ్యారంటీ అఫిడబిట్ విధిగా ఇవ్వాలని అదేవిధంగా డిఫాల్ట్ లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. గత సీజన్ సంబంధించి సీఎంఆర్ రైసు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటివరకు జిల్లా నుంచి 56శాతం పూర్తికాగా ఇంకా 44 శాతం ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు.జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ డిఎం జగన్మోహన్, మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు పాల్గొన్నారు.

# సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ ఏఐటియుసీ ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యదర్శి విజయరాములు, ఎం సి హెచ్ వద్ద అధ్యక్షుడు శ్రీనివాసులు మెడికల్ కాలేజీ వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఫుట్ స్నేహ ఫుట్ పాత్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ నాయకులు శాంతన్న, కర్రెమ్మ గుడి వద్ద సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, శ్రీనివాసపురం రోడ్డు లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వి నాదం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యూనియన్ అధ్యక్షుడు గంధం శీను, మెడికల్ కాలేజ్ వద్ద ప్రిన్సిపల్ కిరణ్మయి ఎం సి హెచ్ దగ్గర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పతాకాలను ఆవిష్కరించారు. కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి పోరాటాలతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పని దినం 8 గంటలకు 12 గంటలకు పెంచిందన్నారు. సంగం పెట్టుకునే హక్కు సమ్మె హక్కు హరించిందన్నారు. కష్టజీవుల శ్రమను దోచి సంపన్నులకు పెడుతోందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి నిర్వీర్యం చేసిందన్నారు. వాటికి పునరుద్ధరించే దాకా పోరాడాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, చిన్న కురుమన్న,గంధం శీను, పృథ్వి నాదం, వరుణ్, జయమ్మ, శిరీష, జ్యోతి, బాలరాజు, వెంకటమ్మ, రమణ,రాంబాబు,పల్లె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు





**- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 01 (నిజం చెపుతాం)గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని నార్లపూర్, వనపర్తి జిల్లాలోని ఏదుల ఫేజ్ 2 రిజర్వాయర్లను సందర్శించారు. మధ్యాహ్నం ఏదుల రిజర్వాయర్ వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంత్రికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్ , ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఏదుల రిజర్వాయర్ ఫేజ్ 2 ను పరిశీలించారు. అనంతరం ఏదుల టన్నెల్ ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# కార్మిక దినోత్సవం సందర్భంగా 2 విలర్ బైక్ మెకానిక్ యూనియన్

**-మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**



భద్రాచలం మే01( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక దినోత్సవం సందర్భంగా 2 విలర్స్ బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు ఆకుల ప్రదీప్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బైక్ మెకానిక్ యూనియన్ వారు మాట్లాడుతూ వారి ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే, వారి సమస్యలు పరిష్కారిస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మెకానిక్ యూనియన్ సభ్యులు గౌరవం అధ్యక్షులు సింగ్ మేస్త్రి , శేఖర్, రాంబాబు వైస్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్, రాంప్రసాద్ , భాను, మంగిలాల్, శ్రీరాముల ప్రసాద్, మధు, విశ్వనాధ, గణేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం నల్ల నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి...

**-సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల.**



చర్ల మే 1, ( నిజం చెపుతాం) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ డిమాండ్ చేశారు మేడే సందర్భంగా మండలంలోని. సిపిఐ . గ్రామ శాఖలలో. కార్మిక అడ్డాలలో. చర్ల మండల కేంద్రంలో. సిపిఐ. ఏఐటీయూసీ. అనుబంధ ప్రజా సంఘాలు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. హమాలీ వర్కర్స్ యూనియన్. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్.. సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో. నృత్యాలు. భారీ ప్రదర్శన నిర్వహిస్తూ. మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మొదటగా. సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ ఎగరవేశారు. అనంతరం. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మాల్యాద్రి ఏఐటియుసి . పథకాన్ని ఎగరవేశారు. అనంతరం. చర్ల బస్టాండ్ వద్ద. ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని. ఏఐటియుసి. అరుణ పతాకాన్ని పింగళి రాము. ఎగరవేశారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని. సాయిల తిరుపతిరావు ఎగరవేశారు.. అనంతరం. మెయిన్ సెంటర్లో. గల హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియు సి పథకాన్ని. రవి ఏక య్య ఎగరవేశారు. అలాగే తిప్పాపురం లో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని నూప మో తిర్ ఎగరవేశారు. పెద్ద మిసలేరు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. పాలవంచ రామారావు ఎగరవేశారు. నాయక కొత్తూరు బెస్ట్ కొత్తూరులో. పాలెం సత్యనారాయణ. మునిగిల రామారావు ఎగరవేశారు. తేగడలో. ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని. కోడి రెక్కల రాజారావు ఎగరవేశారు. తేగడలోని ఏఐటియు సి పతాకాన్ని. వాసం నాగేశ్వరావు ఎగరవేశారు. కుదునూరులో ఏర్పాటు చేసిన రుణ పథకాన్ని కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణలు ఎగరవేశారు. కలివేరులో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. నాని పెళ్లి భద్రం మల్లం నాగేశ్వరరావు ఎగరవేశారు. ఏఐ టీయు సీ అరుణ పథకాన్ని. ఉప్పులూరు రాంబాబు ఎగరవేశారు ఈ. యొక్క. మేడే ఉత్సవాల ప్రదర్శన. భారీ ఎత్తున. చర్ల నలుమూల. నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ నాయకులు. జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల మండల కార్యదర్శి రూప పోతయ్య.నూప తిరుపతిరావు పాలవంచ రామారావు పాలెం సత్యనారాయణ మునిగిల రామారావు కోడి రెక్కల రాజారావు మల్లన్న నాగేశ్వరరావు నాని పల్లిభద్రం కట్టం నాగేశ్వరరావు ఉప్పులూరి వెంకట నరసమ్మ ఉప్పులూరి నాగరాజు సిరిగిరి దుర్గారావు కోటి ముత్యాల రావు చల్లా లక్ష్మీనారాయణ గుంజి మాల్యాద్రి సాయిల్ తిరుపతిరావు నంబూరి నాగేశ్వరరావు అనిల్ రాజేష్ వెంకట్రావు సత్యనారాయణ ఆదినారాయణ రవి ఏకయ్య రాము నరసింహారావు రమణయ్య మహేష్ తేజ.. బిల్డింగ్ వర్కర్స్. హమాలి వర్కర్స్. పెయింటింగ్ వర్కర్స్. యూనియన్ల నాయకులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మరియు ఆర్.ఆర్.కె.వాహిని కళాశాల



**-విద్యార్థులను సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...**

భద్రాచలం మే01 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మరియు.ఆర్.ఆర్ కె.వాహిని కళాశాల విద్యార్థులను సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. 92% ఉత్తీర్ణత సాధించారు.స్కూల్ ఫస్ట్ 1ఫస్ట్క్లాస్ హాసిని 569/600, 2 ఎండి జానవికాసిని 551/600, 3ఆర్.డి పి.లక్ష్మి 531/600 మార్కులు సాధించారు.అలానే 500 మార్కులకు పైగా 10 మంది, 450 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతుల్లో చదువుకొని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మరియు వారికి విద్యను అభ్యర్థించిన ఉపాధ్యాయులను మరియు ఎంఈఓ %డ% ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ రమా ని అభినందించారు.గత సంవత్సరం ప్రభుత్వం బాలిక ఉన్నత పాఠశాలలోనే చదువుకున్న కమ్మిలి కావ్య హరి సత్య శ్రీ మంచి మార్కులు సాధించినందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.తెలిపారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు...

**-అల్లాడి జయరాజ్**

భద్రాచలం మే 01 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసీ కాలనీ నందు దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సమావేశ ఉద్దేశించి దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజ్ మాట్లాడుతూ..ప్రజా పాలనలో ప్రజాసమస్యలు పట్టించుకునే ప్రజా ప్రతినిధులే కరువయ్యారని,ప్రజల సమస్య ను ప్రజా ప్రతినిధులకు పదిసార్లు చెప్పినపట్టించుకు పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.గత ప్రభుత్వ విదానాలతోనే ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, గత ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశతో ఉన్న ప్రజలకు నిరాశ కనిపిస్తుందని అన్నారు. పేద ప్రజల సమస్యల పై మాట్లాడదామంటే ఎవరిని దగ్గరికి రానిచ్చే పరిస్థితి ప్రజా ప్రతినిధుల వద్ద అధికారులు ప్రజాప్రతినిధుల వద్ద చిత్తశుద్ధి లేదని, ప్రజా సమస్యలు ఎక్కతీరుతున్నాయని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా మారిందని, గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామని ఇచ్చి మాట తప్పారని అన్నారు.భద్రాచలం పార్లమెంట్ సభ్యులు ఎంపీ, ఉన్నారా లేరా అనుమానం




కలుగుతుందని,ఎమ్మెల్యే, ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని, మా ,మన ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలని నిరుపేదలైన వారికి చేయూతనియ్యాలని ఈయన అన్నారు.లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ సమావేశం లో దళిత ప్రజా సంఘం నాయకులు రాజు, కనక రాజు, కొంగా దిలీప్, సాగర్, శ్రీను, శాంతి రాజు,యేసు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే

భద్రాచలం మే 01 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఎం పట్టణ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ'మే డే' స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలనిపిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి నిర్వీర్యం చేస్తోందని అన్నారు. దేశంలో వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికుల, ప్రజల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజా ఉద్యమం నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ




సభ్యులు నాదెళ్ల లీలావతి, అంబోజీరత్నం, సిహెచ్ మాధవరావు, యు జ్యోతి, కే శ్రీనివాస్, జీవనజ్యోతి, భూపేంద్ర, అన్వేష్, అజయ్ కుమార్, డి కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుడి దశదినకర్మలకు ఆర్థిక సహాయం

**-అందజేసిన గ్రామీణ వైద్యులు.**

భద్రాచలం మే 01 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం కుదునూరు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కర్రీ సతీష్ దశ దిన కర్మలకు చర్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సం ఘం జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంక టేశ్వర్లు,చర్ల మండలం అధ్యక్షుడు గౌరవ అధ్యక్షులు బనాతి యోహాను తాళ్లూరి రంగారావు,మండల మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఎడారి శ్రీనివాసరావు మండల ఉపా ధ్యక్షులు పూసం సాంబశివరావు,దొడ్డి రమణారావుల ఆధ్వర్యంలో 11,800 రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని సోదరుడు కర్రీ సాంబశి వరావు,తల్లి నర్సమ్మ లకు గురువారం అందజేశారు. అనంతరం గ్రామీణ వైద్యులు కీర్తిశేషులు కర్రీ.సతీష్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని



సోదరుడు కర్రీ సతీష్ దశదినక ర్మలకు ఆర్థిక సహాయం అందజేసిన గ్రామీణ వైద్యులకు ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా "మే డే", పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఉత్సవాలు

బోనకల్, మే 1.నిజం చెపుతాం: 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం "మే డే" కార్యక్రమాలను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలాగే అత్యంత నిరాడంబరుడు, త్యాగధనుడు, సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మేధావి పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బోనకల్ మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ వద్ద బోనకల్ మండల సిఐటియు కన్వీనర్ బోయినపల్లి వీరబాబు సిఐటియు జెండాని ఎగరవేశారు, జగ్గయ్యపేట ఆటో వర్కర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రభాకర్ జెండా ఎగరవేశారు అనంతరం వివిధ రంగాల కార్మికులు ర్యాలీగా బోనకల్ గ్రామంలోని సిపిఎం పార్టీ దిమ్మె పై బోనకల్ గ్రామ భవన నిర్మాణ నాయకులు గంగుల శివ మేడే జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికులు ర్యాలీగా వెళ్లి గ్రామంలోని బొడ్డురాయి సెంటర్ లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మెపై పార్టీ కార్యదర్శి ఉప్పర శ్రీను జెండాను ఎగరవేశారు అక్కడ పుచ్చలపల్లి సుందరయ్య 112 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సుందరయ్య ఫోటోకు సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఎస్టి కాలనీలో బోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్యాజాలు మేడే జెండాను ఎగరవేశారు, పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు పంతు పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. సిపిఎం ఆఫీస్ పై ఏర్పాటు చేసిన మేడే జెండాను పార్టీ బోనకల్ మండలం కార్యదర్శి కిలారు సురేష్ ఎగురవేశారు. బోనకల్ స్టేషన్ సెంటర్లో పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు పారేపల్లి కొండలు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దిమ్మెపై మేడే జెండాను గుగులోతు పంతు



ఎగురవేశారు. ఈ మేడే కార్యక్రమంలో దొండపాటి నాగేశ్వరరావు,గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, బిళ్ళ విశ్వనాథం, గద్దె రామారావు, నారపోగు జాన్ సైమన్, చెన్న లక్ష్యాద్రి, గుగులోతు శ్రీను, బొబ్బిళ్ళ పాటి రాజు, భూక్య శ్రీను, గుంటి శ్రీను, మచ్చ గురవయ్య, అంబటి సంపత్, పెయింటర్ రంగా కార్మికులు కన్నకంటి నాగరాజు, ఎరుకల శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు మంద నాగరాజు, అంతోటి రమేష్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, గుగులోతు వెంకటేశ్వర్లు, అంతోటి నాగేశ్వరరావు, చింతల వెంకటేశ్వర్లు,మరీదు పుల్లయ్య, ఆటో కార్మికులు భూక్య జ్వాల, భూక్య సైదులు, వెలుగుల సతీష్ మరియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు,

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండాఒక్కటే...





**- మే డే వేడుకల్లో సిపిఎం మండల కార్యదర్శి మచ్చారామారావు..**

చర్ల మే1 (నిజం చెపుతాం ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజెండా ఒక్కటే అని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు అన్నారు 139వ మే డే సందర్భంగా మండల వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు గ్రామాల్లో సిపిఎం జండా ఆవిష్కరణలు నిర్వహించి సభలు సమావేశాలు జరిపారు సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ జెండా మండల కార్యదర్శి మచ్చ రామారావు ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడారు పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న హక్కులపై నేటి పాలకులు తీవ్రంగా దాడి చేస్తున్నారని విమర్శించారు కార్మిక ప్రజా హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉన్మాదపూర్వకమైన దాడులను ప్రతికటించి ప్రజాస్వామ్య హక్కుల రక్షణ కోసం కృషి చేయటమే మేడే అమరవీరులకు ఇచ్చే నివాళులు మచ్చ రామారావు పేర్కొన్నారు దేశవ్యాప్తంగా రైతులు పంటల గిట్టుబాటు ధరలు చట్టం కావాలని కార్మికులు కనీస వేతనం 26,000 కావాలని పోరాటం చేస్తుంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం మాత్రం అందరికీ ఒకే గుడి అందరికీ ఒకే స్మశాన వాటికంటూ పనికిమాలిన నినాదాలు ఇస్తుందని విమర్శించారు ప్రజలకు కార్మికులకు కావాల్సింది గుడి స్మశాన వాటిక కాదని తెలిపారు చదువుకునేందుకు బడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిపి పరిశ్రమలు కావాలని డిమాండ్ చేశారు దళితులు ఆదివాసీలపై తీవ్రమైన హింసను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు శాంతి చర్చలకు సిద్ధపడిన మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ఏజెన్సీ ప్రాంతంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మావోయిస్టులపై కేంద్రం ఎక్కుపెట్టిన హింసాహిత చర్యల వల్ల అమాయకుడైన ఆదివాసి ప్రజలు ప్రాణాలు కోల్పోతూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మికులు రైతులపై ఆర్థిక భారాలు వేస్తుందని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కనిపిస్తుందని విమర్శించారు దేశంలోనూ రాష్ట్రంలోనూ ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలో ఉందని తెలిపారు సంక్షేమ పథకాలకు నిధులు కోత పెట్టడం ద్వారా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వాలు తూట్లు పడుతున్నాయని విమర్శించారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు మేడే పోరాట స్ఫూర్తితో సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయటం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని పార్టీ శ్రేణులకు చేశారు కార్మిక కర్షక ఐక్యతతోటి మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ సిపిఎం సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని మచ్చ రామారావు తెలిపారు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నవీన్.పొడుపుకంటి సమ్మక్క. పామూరి బాలాజీ.బందెల చంటి. హరినాథ వర్మ. షారోని వరలక్ష్మి రాధా తదితరులు పాల్గొన్నారు

# ఐ ఎన్ టి యు సి బొగ్గు ముఠా కార్యాలయంలో మేడే జెండా ఆవిష్కరణ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- లారిలోడింగ్ అన్ లోడింగ్ వర్కర్ యూనియన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కేంద్రంలో మే డే సందర్భంగా మణుగూరు కాలరీస్ కోల్ లారిలోడింగ్ అన్ లోడింగ్ వర్కర్ యూనియన్ ఐ ఎన్ టి యు వారి ఆహ్వానం మేరకు రాజీవ్ గాంధీ భవన్ బొగ్గు ముఠా కార్యాలయంలో మే డే సందర్భంగా మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు అని ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి అని ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం చేసి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం అని 24 గంటలలో 8 గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులని ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు అని తెలియజేశారు కార్మికుల పట్ల కార్మికుల శ్రేయస్సు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని



తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం బొగ్గు ముఠా కార్మికులు పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తేడా తగు అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు అనంతరం 14 టైర్స్ లారి యూనియన్ కార్యాలయంలో యూనియన్ సభ్యులకు స్వీట్స్ తినిపించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు , బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు 14 టైర్ లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలనాయకుడు అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, బొగ్గు ముఠా కార్మికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలలో 117 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

**- ఏప్రిల్ నెలలో 9 లక్షల 26 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి**
**- వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ఉద్యోగులు పని చేయాలి**
**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో లక్ష్యానికి మించి ఉత్పత్తి సాధించిందని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పేర్కొన్నారు. బుధవారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో మొదటి నెల 117 శాతం ఉత్పత్తి తో ముందుంది వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మే జూన్ నెలలో ఎక్కువ ఉత్పత్తి సాధించాలన్నారు. ఏప్రిల్ నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల 26 వేల 500 టన్నులకు గాను 10 లక్షల 88 వేల 198 టన్నుల బొగ్గు ఉత్పత్తి అనగా 117 శాతం ఉత్పత్తి సాధించింది. ఏప్రిల్ నెలలో 11 లక్షల 65 వేల 620 టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణ చేయడం జరిగింది. ఏప్రిల్ నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 89 శాతం తో 13 లక్షల 33 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. పదవి విరమణ, మెడికల్ ఉద్యోగులకు, పెన్షన్, గ్రాడ్యుయుటి, నూతన చేరికలు, మెరిట్ స్కాలర్షిప్ తదితర అంశాలకుసంబంధించిన చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. గత వర్ష కాలంలో మణుగూరు ఏరియా నీట మునిగి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగిన విషయం తెలిసింది ఈ ఏడాది అలాంటి నష్టం వాటిల్లకుండా సి ఎస్ ఆర్ నిధుల నుంచి మున్సిపాలిటీ పరిధిలో




ఉన్న వాగుల పూడిక తీతకు రూ.75 లక్షలకు ఎస్టిమేట్ ఇవ్వగా 24.97 లక్షల చెక్కును ఇవ్వడం జరిగింది. కోడిపుంజుల వాగు మరమ్మత్తులకు రూ 54.74 లక్షల ఇవ్వడం జరిగింది. మణుగూరు పరిధిలో ఉన్న ఐదు చెరువుల పూడిక తీత చెరువు కట్ట నిర్మాణ పనులకు సుమారు రూ.3.21లక్షల సి ఎస్ ఆర్ నిధుల కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జియం డి శ్యాంసుందర్ ఎం ఎన్ జి ఓసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస చారి, ఓసి టు ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్ ఏజీఎం సివిల్ డి వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ డీజీఎం (ఐ ఈ) కె వెంకటరావు, డిజిఎం (ఎఫ్ అండ్) ఎం అనురాధ, మెడికల్ సూపరిం టెండెంట్ శేషగిరిరావు ఏరియా సెక్యూరిటి అధికారి కె శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారిసింగుశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలోని, మే డే, కార్మికుల దినోత్సవం

నిజం చెపుతాం న్యూస్ నేలకొండపల్లి, మే 01( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధి ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నెలకొండపల్లి పట్టణ కేంద్రంలో మే డే సందర్భంగా, ఐ ఎన్ టి యు సి. కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి అధ్యక్షుడు మామిడి కృష్ణ, మరియు కార్యదర్శి కొండ ఉపేందర్ ఆధ్వర్యంలో జండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఐ ఎన్ టి యు సి. అధ్యక్షులు, మామిడికృష్ణ, కార్యదర్శి, కొండా ఉపేందర్, నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలి

## - జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లందు మే 1( నిజం న్యూస్) ఇల్లందు కోర్టు ఆవరణంలో మే డే సందర్భంగా ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మే డే అంటేనే ఒక చరిత్రత్మక దినోత్సవం అని పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు సమాన పని వేళలు సమాన వేతనం ఉంటాయని ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాలు పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని మహిళలకు పని ప్రదేశాలలో యాజమాన్యాలు భద్రతపరంగా బూట్లు టోపీలు హ్యాండ్ గ్లౌజులు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు చేశారు కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉ మామహేశ్వరరావు తపాలా సిబ్బంది కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# మే డే సందర్భంగా టి ఆర్ వి ఎస్ జండా ఆవిష్కరణ

## - భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట మండల కేంద్రంలో బుక్కరి బుచ్చిబాబు అధ్యక్షతన ఆధ్వర్యంలో మేడే సందర్భంగా టి ఆర్ వి ఎస్ మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూమే డే అనేది కార్మికుల పండుగ అని కార్మిక కర్మిక కష్టజీవుల బానిస సంఖ్యలను తెగిన రోజని ఇది అందరూ కార్మికులు జరుపుకోవాలనిపండుగ అని అన్నారు అదేవిధంగా అశ్వారావుపేట మండలం రజకులు మేడే జెండా ఆవిష్కరణకు వచ్చి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు అని ఆనాడు చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పని చేశారని ఆమె స్ఫూర్తి యావత్ రజకులు అనుసరించాలని రజకులందరు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం వెంటనే 50 సంవత్సరాల ప్రతి రజకుడికి పెన్షన్ విధానాన్ని మంజూరు చేయాలని రజకులు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం 6గ్యారంటీ పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంద్రమ్మ ఇల్లు రాజీవ్ యువశక్తి పథకంలో రజక జనాభా దామాషా ప్రకారం పథకాలు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గాడి చర్ల శ్రీను ,తలుపుల నాగేశ్వరరావు, గుమ్మడి ఆదినారాయణ , అలాంటి రామ్ సాయి, బండి కృష్ణ , బండి రాము , గాడిచర్ల వెంకటేశ్వర్లు , రాయల కృష్ణ , సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# 10 ఫలితాలలో జ్యోతి హై స్కూల్ ప్రభంజనం....

భద్రాచలం మే 01 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన జ్యోతి హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు డివిజన్లోనే అత్యధిక మార్కులను సాధించి సత్తా చాటారు. ప్రధానంగా జ్యోతి హై స్కూల్ విద్యార్థిని అయిన మద్దిబోయిన సంజన 557/600 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా లోహ శ్రీ 552/600 ఐశ్వర్య లక్ష్మి 547/600 సుధా మాధురి 529/600 అన్వేష్ 528 /600 మాకులతో సత్తా చాటారు



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో డివిజన్లోనే అత్యుత్తమ ఫలితాలు జ్యోతి హైస్కూల్ విద్యార్థులు సాధించారని స్పష్టం చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే జ్యోతి హై స్కూల్ యొక్క ప్రత్యేకత అని సాధారణ ఫీజులతో కార్పొరేట్ ఫలితాలను మా విద్యార్థులు సాధించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన సంజన ను జ్ఞాపికతో అభినందించారు.

# జిఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జ్ మే 01 (నిజం చెపు తాం) నియోజకవర్గం లో పెద్ద శంకరంపేట్ మండల్ గొట్టిముక్కుల గ్రామం లో జి ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. లిజి ఎమ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ సూచన మేరకు ఈ కార్యక్రమం గొట్టిముక్కుల గ్రామం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్, బి. తుకారాం. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు మహేందర్, చాకలి దుర్గయ్య, లక్ష్మయ్య మహారాజ్, సంజువు, సంగయ్య, జక్కా పోచయ్య, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు గ్రామ ప్రజలకు పోషకాహారాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫౌండేషన్ తమ సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ప్రతినిధులు తెలిపారు




# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1 (నిజం చెపుతాం):-జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మోదీ, కిషన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. కేంద్రం నిర్వహించే జనగణన, కులగణన ఆధారంగా దేశంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు.



# నిజామాబాద్ రూరల్ బీసీ సంఘం అధ్యక్షులుగా నరేష్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1 (నిజం చెపుతాం):-నిజామాబాద్ లో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, బీసీ నాయకులు కలిసి నిజామాబాద్ రూరల్ బీసీ సంక్షేమ సంఘం రూరల్ అధ్యక్షులుగా సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన సాయిరి ( బండారి) నరేష్ ని గురువారం ఎన్నుకోవడం జరిగింది. నరేష్ తనవంతుగా బీసీ సంక్షేమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.



# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మే డే సంబరాలు

కల్లూరు మే 1 ( నిజం న్యూస్)::రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎర్ర జెండాల రెపరెపల నడుమ కార్మిక సంఘాలు 139 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని అన్నారు. కార్మిక సంఘాల నాయకులు రక్త తర్పణ, జైలుకెళ్లి, హింసించబడి, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని అవి అమలు అయితే కార్మికులు రోడ్డున పడి అడుక్కునే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్డ్ అయిన తర్వాత 9 వేలు పించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెనుకకు తీసుకోవాలని,నాలుగు లేబర్ కోడ్ లు రద్దుచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ కార్యదర్శి సీతారాములు, సత్యం, మంగన్న, పరిమళ, మాల్యాద్రి, పున్నయ్య కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం మే 01 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కునవరం రోడ్డులో శ్రీ సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మరియు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య,సాయిబాబా గుడి పాలకవర్గ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కోమ్మనపల్లి ఆదినారాయణ,కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మికులకు మేడేలిశుభాకాంక్షలు

## - తెలిపిన టీడీపీ నాయకులు జేరుపోతుల కుమార్

జనగాం జిల్లా మే 1(నిజాం చెపుతా%శీ%): జనగామ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర టి న్ టి యు సి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరుపోతుల కుమార్ ఆధ్వర్యంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్మికుల జెండా ఎగురవేసి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ రోజుకు 8 గంటల పనికి తగ్గ వేతనం సాధించిన రోజు మే డే భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన కార్మిక చట్టాలు నేటికి పూర్తిగా అమలు కావడం లేదని ఈ సి ఐ పి ఫ్ ఫండ్స్ సంబంధిత శాఖల అధికారులు సరైన సమయానికి చెల్లించడం లేదని కార్మికులకు అత్యవసర సమయంలో వైద్య సౌకర్యం అందరం లేదు.సంబంధిత అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయి బాధ్యత వహించి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ ఆటో కార్మికులకు పారిశుద్ధ కార్మికులకు అసంఘటిత కార్మికులకు ప్రపంచ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు .ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ఎల్లేష్ ఆకుల దుర్గాప్రసాద్ సౌమిత్రి శ్రీనివాస్ సుద్దాల సురేష్ తాటికాయల కొమురయ్య పాలమాకుల కుమార్ కృష్ణ పాల్గొన్నారు.



# పదవ తరగతి లో సత్తా చాటిన తెలంగాణ గురుకుల విద్యార్థులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 01(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం, తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి స్వప్న గంగారాం గారి కూతురు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల విద్యాలయం ఎన్సన్ పల్లి సిద్దిపేట లో పదవ తరగతి చదువుతున్న కుమ్మరి అలేఖ్య బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు



562 మార్కులు సాధించి విద్యార్థిని చదువుతున్న పాఠశాలలో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థిని ని ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం విద్యార్థినులకు మంచి విద్య బోధనను అందించడం తోనే విద్యార్థినీ లు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు అని విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# కార్మిక హక్కులను కాపాడాలి కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

## - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1( నిజం చెపుతాం )అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో "అంకిత ఎన్జీవో టీం" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు, అనంతరం అంకిత ఎన్జీవో టీం తరపున కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రామిక, కర్షక, కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని తెలిపారు చారిత్రాత్మక మే డే ఆవిర్భావ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకుని మేడేస్ఫూర్తితో శ్రామికుల హక్కులను కాపాడుతూ వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు.ఈ కార్యక్రమంలో అంకిత ఎన్జీవోస్ టీం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బ్రహ్మం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిహార్ అహ్మెద్,సి ఎస్ సి కోఆర్డినేటర్ గణేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, సురేష్ కుమార్, భాను, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.



# పది లోలిప్రభుత్వ ఉన్నత పాఠాశాల టాపర్ గా నీతుశ్రీ

సంగారెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి మే 01 (నిజం చెపుతాం ) నారాయణ పట్టణములో గల ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ మీడియములో 10 తరగతి లో నీతుశ్రీ 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు మన్మధ కిశోర్ తెలిపారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు.అభినందనలు తెలిపారు. పేద రైతు కుటుంబం లో పుట్టి ఇంగ్లిష్ మీడియాంలో ఉత్తమ ప్రతిబ కన బర్చిననీతూ శ్రీ కి వారి తల్లి దండ్రులకు అందరు అభినందనలు తెలిపారు



# ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ మే డే సభ కు ముఖ్యఅతిథిగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 1 ( నిజంచెపుతాం )మేడే సందర్భంగా రామంతాపూర్ లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ మే డే సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రమదోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ. వేసిన ముందుఅడుగే మే డే అందరూ 1886 లో స్టార్ట్ అయినా ఈ ఉద్యమం ప్రపంచవాప్తంగా సంచరించి ప్రతి ఓక కార్మికుడుకి స్ఫూర్తితో మే డే... గా ఏర్పడిందన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దుష్టి కి మీ సమస్యలను తీసుకెళ్లి మీకు కావాల్సిన ఎలక్ట్రీషియన్ వాళ్లకి స్థలం, ప్రభుత్వ పథకాలు, యువవికాసం, ఇందర్మిళ్ళు, హాస్పిటల్ లో చికిత్స కోసం ఎల్ ఓ సి సీఎం రిలీఫ్ ఫండ్ కానీ మీకు కావాల్సిన సౌకర్యాలను నా తరుపున జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధ్యక్షులు కొండా బాలిరెడ్డి



రామంతాపూర్ అధ్యక్షులు గణేష్ వారు అడిగిన మాట ప్రకారం కమిటీకి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేష్ రెడ్డి తో మాట్లాడి మీకు ఏర్పాటు చేస్తాను అని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో నరేందర్ వెంకటేష్ గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

# హైకోర్టు ఉత్తర్వుల ను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక )నల్లచెరువు పక్కన ఉన్న ప్రైవేట్ భూములను ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకుంటుందని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పనులు చేపడుతున్నారని స్థానికుల విజ్ఞప్తి మేరకు గురువారం బాధితుల దగ్గరికి వెళ్లి పరిశీలన చేసిన ఎంపీ ఈటల రాజేందర్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హైడ్రా చట్టం తెచ్చి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ప్రజల ఆగ్రహంతో హైడ్రా తోక ముడిచింది. పేద ప్రజల ఆక్రందనలకు, ఆవేదనకు దుఃఖానికి భయపడ్డ రేవంత్ రెడ్డి దొడ్డి దారిన మరో పిచ్చి పని చేస్తున్నాడు. ఒకనాడు హైడ్రా పేరుతో నిర్ధాక్షణ్యంగా షట్టర్లు కూల్చివేస్తే మనోవేదనకు గురై బుచ్చమ్మ చనిపోయింది. నల్లచెరువు విస్తీర్ణం 20 ఎకరాలుంటుంది. అందులో ప్రభుత్వ పరంగా ఉన్న భూమి ఏడెకరాల 36 కుంటలు మాత్రమే. మిగిలినదంతా రైతుల పట్టా భూములు. హైదరాబాదులో అర్బనైజేషన్ జరిగిన తర్వాత చెరువుల పారుదల లేదు.. వ్యవసాయ పొలాలకు నీరు బంద్ అయిన తర్వాత ఎఫ్ టి ఎల్ అన్ని పోయి... ఈ పట్టా భూములలో మట్టి నింపుకొని షెడ్డులు వేసుకొని వాడుతున్నారు. నల్ల చెరువులో ఉన్న ప్రైవేట్ రైతుల భూములు నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లు పెట్టి వాటిని బావులు లెక్క తవ్వే ప్రయత్నం చేస్తున్నారు. పట్టా భూములు ఉన్న రైతులు హైడ్రా అధికారులను, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు ఎక్కడ నుంచి సమాధానం రాకపోతే చివరికి న్యాయం జరగాల్సింది కోర్టులలో కాబట్టి హైకోర్టు మెట్లు



ఎక్కారు. మీరు ప్రైవేటు పట్టా భూములలో ఏలాంటి చర్యలు చేపట్టవద్దు. వాళ్లని ఇబ్బంది పెట్టొద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కోర్టు, చట్టమంటే గౌరవం లేదు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూడా నిన్న ఇక్కడ అధికారులు మిషన్లు పెట్టి ప్రైవేట్ పట్టా భూములలో మట్టిని తీస్తా ఉంటే ఎంత మొత్తుకున్నా ఆపలేదు. మీరు ఒకవేళ నల్లచెరువుని బ్యూటిఫికేషన్ చేయాలి అనుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ పట్టా భూములకు ఎంత విలువైతే ఉంటుందో అంత భూమి మాకు ఇవ్వండి, లేదా కంపెన్సేషన్ ఇచ్చి తీసుకోండి. మేము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు, చెరువుల బ్యూటిఫికేషన్ కు వ్యతిరేకం కాదు కానీ ప్రైవేట్ వ్యక్తుల ఇల్లు గుంజుకుంటా అంటే ప్రైవేట్ పట్టా భూముల గుంజుకుంటా అంటే నీ అబ్బ జాగిరి కాదు అని హెచ్చరిస్తున్నాను.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి : రాచకొండ సిపి సుధీర్ బాబు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( నిజం చెపుతాం )రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో మల్కాజిగిరి జోన్ లోని నేరేడ్ మెట్ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించారు. రాచకొండ కమిషనర్, ఆర్కేఎస్సీ చైర్మన్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నారు. అనంతరం రాచకొండ సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్తో పాటు ఎక్రే అల్ట్రాసౌండ్ స్కానింగ్తో సహా వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందించారు. దీనికి అదనంగా, సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ డిజిటల్ ఉచిత కంటి పరీక్ష అందించగా, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రులు దంత సంరక్షణకు అవసరమైన పరికరాలు మౌలిక సదుపాయాలను అందించాయి. డాక్టర్ కె.కల్పన రఘునాథ్ క్యాన్సర్ ని ముందుగానే గుర్తించడం, దాని నివారణ చికిత్సా, జీవనశైలి మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీలు పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డిసిపి సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే సంబరాలు

హుజూర్ నగర్ మే 1 నిజం చెపుతాం న్యూస్ కార్మికుల హక్కుల పరిరక్షణ ధ్యేయం జడ శ్రీనివాస్ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుల హుజూర్నగర్ లోని వివిధ ప్రాంతాల్లో 139 మే డే సందర్భంగా ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించుకొని అనంతరం జరిగిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల కుల రక్షణ కోసమే ఏఐటీయూసీఆర్భించిందని వారి పరిరక్షణ మా ధ్యేయమని రాష్ట్రాన్ని కేంద్రాన్ని పరిపాలిస్తున్న పాలకులు చట్టాల సవరణ పేరుతో కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారని చికాగో నగరంలో కొలంబస్ లో జరిగిన పని గంటల విధానం సమ్మె కార్మికులపై పెట్టుబడిదారీ వర్గం పైశాచిక కాల్పులతో వందలాదిమంది కార్మికుల మరణించగా వారి రక్తం నుండి వచ్చినది ఎర్రజెండా ఆ జెండా పండుగ నేడు అని నేటి పాలకులు నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విద్యా వైద్యం పేదవారికి అంది పరిస్థితి లేదని ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని లేనియెడల ఈ ప్రభుత్వాల మెడలు ఉంచి సాధించుకుంటామని ఆయన



అన్నారుబిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిట్టి ప్రసాద్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ముడుసు పాపారావు బండి భాస్కర్ పాలడుగు రాజు బొప్పనరాజు భానుమతు సైదులు పండగ ఎంకన్న జక్కుల మల్లయ్య బెల్లంకొండ రామ్మూర్తి చక్రాల వెంకటేశ్వర్లు వీరేశం బాలాజీ పంకజ.ప్రదీప్ మంగల్ సంజయతదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం సిఐటియు జెండా ఆవిష్కరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( నిజం చెపుతా%శీ% ) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా వాడవాడలా సిపిఎం పార్టీ సిఐటి యు ఆధ్వర్యంలో చిల్కానగర్ ఉప్పల్ రామంతపూర్ హబ్సిగూడ ఉప్పల్ పారిశ్రామిక వాడలలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది అలాగే ఈసీఐఎల్ సిఐటియు ఆఫీస్ నుండి ఉప్పల్ బీరప్ప గడ్డ సిఐటియు ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. అలాగే ఉప్పల్ సిఐటియు ఆఫీసు నందు రాష్ట్ర నాయకులు డిజి నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అలాగే డిజి నర్సింగ్ రావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మే 20న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం కార్యదర్శివర్గ సభ్యురాలు కే రవి ఎం వినోద సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ అశోక్ జె చంద్రశేఖర్ సిఐటియు నాయకులు జి శ్రీనివాసులు జె వెంకన్న గణేష్ ఉప్పల్ సర్కిల్ నాయకులు ఎండి గౌస్ జై లలిత ఊర్మిళ నాగరాజు వై వెంకటేశ్వర్లు ఏం అశోక్ రెడ్డి స్వామి భీష్మ చారి తదితరులు పాల్గొన్నారు.



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( నిజం చెపుతాం** )అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం వేడుకలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఘనంగా ఫ్లాగ్ హొస్టింగ్ చేసి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల నగేష్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక లోకానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు అన్ని తేలీపరు అన్ని రంగాలలో కార్మికులకు సముచిత గౌరవం లభించాలని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఫలాలను వారికి అందాలని సూచించారు,



# గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మనసున్న మారాజు

**ఛ- ఆరు లక్షల సంత నిధులతో సిసి రోడ్ల నిర్మాణం**

**- కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్న నాయకుడు**

అల్లాదుర్గం మే 1 (నిజం చెప్తాం)అల్లాదుర్గం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని, మంచి మనస్తత్వం ఉన్న మనసున్న మారాజు.. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయికుమార్. మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఉప్పరి సంగమ్మ, వెంకయ్య ఏకైక కుమారుడు సాయికుమార్, సంగారెడ్డిలో నివసిస్తూ, ప్రజలకు ఆపదలో సేవలందించేవాడు .తన సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. రాజకీయాలపై ఆసక్తి పెంచుకొని ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో 2019 లో మండల పరిషత్ ఎన్నికల లో తన భార్యను, ఎంపీటీసీగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయించి విజయం సాధించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారు, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ



కార్యకర్తలకు అందుబాటులో నిలుస్తున్నాడు. గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ రాజకీయ నాయకుడిగా ప్రజా సేవకుడుగా గ్రామ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడు.. గ్రామంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ 5000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాడు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా తన సొంత ఖర్చులతో పలు కాలనీలో కార్యకర్తల ఇంటిముందు సిసి రోడ్లు వేయించారు. తన పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న సాయికుమార్ ను ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న నిజమైన నాయకుడని గ్రామస్తులు అభినందిస్తున్నారు.ం

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 01(నిజం చెపుతాం)కార్మికులకు కనీస వేతనం18000 ఇవ్వాలి

మే డే సందర్భంగా నారాయణఖేడ్ మండల కేంద్రంలో ఎఐటియుసి జెండా ఆవిష్కరణ గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నారాయణఖేడ్ మండల కేంద్రలలో ఎఐటియుసి జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎఐటియుసి డివిజన్ నాయకులు ఆనంద్ ,చిరంజీవి,మాట్లాడుతూ. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చిందని అన్నారు రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యానికి కుట్ర



చేస్తుందని ఆరోపించారు గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 18000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించడం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటీయూసీ డివిజన్ నాయకులు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సబ్మిట్ చేయాలి

**- ఎంపీడీవో సరోజ**

గరిడేపల్లి మే 1 (నిజం చెపుతాం) నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరోజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడు పథకంలో అందుబాటులో ఉన్న యూనిట్లపై ఆన్లైన్లో అప్లై చేసిన ఆ దరఖాస్తు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లో సబ్మిట్ చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తుల వివరాలను కులాల వారీగా రిజిస్ట్రార్లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 3400 మంది యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేశారని, 2820 దరఖాస్తులు కార్యాలయానికి అందాయని, ఇంకా మిగిలన 580 దరఖాస్తులు కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2 గంటల వరకు అందించాలని కోరారు.2



# మేడే, మే 1.ఒక పోరాట స్ఫూర్తి కార్మికుల ఐక్యత దినోత్సవం

**- కొదమ గుండ్ల నగేష్ సిపిఎం పట్టణ కార్యదర్శి.**




నేరేడుచర్ల మే 1(నిజం చెపుతాం న్యూస్): ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను నేరేడుచర్ల పట్టణంలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించరు నేరేడుచర్ల సిపిఎం కార్యాలయం నుండి పట్టణంలోభారీగా ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ రోజుకు 18 -20 గంటల పని దినానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో 18 36 లో కార్మికులు చేసిన పోరాటానికి ప్రతిఫలంగా రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయడం జరిగింది ఆ స్ఫూర్తితో ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికుల పోరాట ఫలితంగా 8 గంటల పని విధానాన్ని కార్మికులు సాధించుకుని మే 1న కార్మిక దినోత్సవంగా కార్మికులు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తుందని అన్నారు అంతేకాకుండా ఈ పది సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటుపరం చేస్తుందని కార్మికులకు కనీస వేతనం ఇచ్చే పరిస్థితి లేదని కార్మిక కర్షకుల కు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న అసంఘటితరంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు లేదని కార్మికులకు కనీస జీవో చట్టం అమలు కాలేదని అన్నారు దేశంలో అసంఘటితరంగా కార్మికులందర్నీ రెగ్యులరైజ్ చేసి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆడ మగ తేడా లేకుండా అందరికీ సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5000 రూపాయల పెన్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి హామీ కార్మికులకు పని కల్పిస్తూ ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు ఆటో డ్రైవర్లకు అడ్డాలు లేక పోలీసుల వేధింపుల కు గురి అవుతున్నారని ఆటో కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి వారిని ఆదుకోవాలని కోరారు ఈ మేడే కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిఐటి నాయకులు ఎస్.కె అఫీస్, చిన్న శ్రీను, పటాన్ జానీ, రైతు సంఘం నాయకులు పాతూరి శ్రీనివాసరావు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, తాపీ మేస్త్రి యూనియన్ సంఘం అధ్యక్షుడు యరవ శ్రీనివాస్,గుంజా రవీందర్,చిన్న భాజాలిల, చందమల్ల వెంకన్న పల్లి శాంతయ్య సిపిఎం టౌన్ నాయకులు ఆగనంటి మేనయ్య, గుర్రం యేసు, వాసా సంపత, తాడోజు శ్రీను, అంజి, కోడాటి సైదులు, మచ్చ సోమయ్య,ఆరే వెంకటయ్య, అచ్చాలు,షర్ఫు వెంకన్న, కొండా వెంకటయ్య, దొరపల్లి వెంకటేశ్వర్లు,అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..




ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 15 మంది రిక్షా కార్మికులకు రేషన్ సరుకులు కూరగాయలు పంపిణీ కార్యక్రమం గురువారం నేరేడుచర్లలో నిర్వహించారు. మే 1వ తేదీ ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కష్టాన్ని గుర్తించే, వారి హక్కులు, సంక్షేమం గురించి చర్చించే ప్రత్యేక దినం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మికుల దైనందిన జీవితంలో కొంత భరోసా కలిగించే లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి తెలిపారు.

## ఏ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో...

**- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్.**

నేరేడుచర్ల మే, 1(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణ %ండ% మండల వ్యాప్తంగా 139 వ. ప్రపంచ కార్మిక దినోత్సవం గురువారం కార్మికుల జరుపుకున్నరు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలోని అన్ని అనుబంధ సంఘాల కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే "ను వాడ వాడలా గ్రామ గ్రామాన జండాలని ఎగరవేయ దం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించే. రోజే మేడే అని అన్నారు రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం 1886 మే 1న చికాగో.నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లోచనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన బట్టలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున ఎగరవేస్తున్నామని అన్నారు మండలంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ తమ హక్కుల కై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం జిల్లా అధ్యక్షుడు చిలకలూరి శ్రీను ఏఐటీయుసి మండల అధ్యక్షుడు ఉదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమర్రాజు వెంకట్ సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవింద గౌడ్ ముత్యాల భాస్కర్, ముళ్ళ జానయ్య గొట్టే నాగయ్య, బత్తుల శ్రీనివాస్ శీలం రాంబాబు రావిరాల భ్రమరాంబ పాల్గొన్నారు

# కార్మిక పక్షాన భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాటం

**- బి ఆర్ టి యు నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ**




తుంగతుర్తి, మే 1 నిజం చెపుతాంకార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల కోసం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాడుతుందని నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ చర్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను పురస్కరించుకొని కార్మిక పతాకాన్ని ఎగురవేసి అసువులు బాసిన కార్మికులకు నివాళి లర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ...అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు పని భద్రత కల్పించాలని అన్నారు.అంగన్వాడి సిబ్బందికిఆశా కార్యకర్తలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. 50 మంది డ్రైవర్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సహకారంతో రూ.38 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 3 వేల నుండి 4వేల మంది కార్మిక కుటుంబాలకు రూపాయి ఖర్చు లేకుండా లేబర్ కార్డులు అందజేసిన ఘనత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ది అన్నారు.భారత రాష్ట్ర సమితిలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండి సహజ,ప్రమాద మరణాల బాధితులకు 30 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను సంఘటితం చేయాలని ఆలోచనతో అసంఘటితంగా ఉన్న కార్మికులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చి వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కిషోర్ కుమార్ సహకారంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పేద, బీద కార్మికులకు అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కు, బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెంపపెట్టు లాగా పని చేయాలని కోరారు.హక్కుల కోసం ఉద్యమిస్తే, పోరాడితే, ప్రశ్నిస్తే, అధికార పార్టీలు అక్రమంగా కేసులు పెడుతున్నారనీ అన్నారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలన్నీ వారి గుప్పెట్లో పెట్టారనీ తెలిపారు.ప్రభుత్వ సంపదలను అంబానీ, అదానీలకు దోచి పెడుతున్నారనీ మండిపడ్డారు.కార్మికుల హక్కులను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండలంలోని 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బి ఆర్ ఎస్ టి యు మండల అధ్యక్షుడు గద్దం సోమేష్, కూరపాటి సోమేష్,బిఆర్ఎస్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,మల్లెపాక రాములు, పోలేపాక రాజేష్, జాజుగల్ల అంబేద్కర్, కొండగడుపుల వీరస్వామి,రమణ జయమ్మ, కనకయ్య, కోటేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదువులు కొనసాగాలి

**- నేరేడుచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ లు.**




నేరేడుచర్ల మే, 1 నిజం చెపుతాం న్యూస్:ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు పైసా ఖర్చులేకుండా అత్యుత్తమైన బోధన అందుతుందని నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ముద్రించిన కరపత్రాలను గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆహ్లాదకర వాతావరణం, ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కోసం అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లాల్ సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువ కలిగిన ఆహారం తీసుకోవాలి

**- అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి**



నేరేడుచర్ల మే, 1నిజం చెపుతాం న్యూస్: పోషక విలువల కలిగిన ఆహారం, చిరుధాన్యాలు తీసుకున్నట్లైతే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ అంగన్వాడీ కేంద్రాలతో పాటు మండలంలోని బోడల్ దిన్న అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువ కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపైన బాలింతలు, గర్భవతులు, తల్లులకు అవగాన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తు చూపించుకోని పిల్లల పోషణ స్థాయి గురించి తెలుసుకోవాలని కోరారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను గుర్తించి పరీక్షలు చేసి వారికి బాలామృతం పంపిణీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 3వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బోడల్ న్న కార్యదర్శి పద్మ, ఏఎన్ఎం మమత, అంగన్వాడీ టీచర్లు సంధ్య, గోరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ హెల్పర్లు, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

# పాలవరపు లక్ష్మీనరసియ సేవలు మరువలేనివి





**- ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు**

తుంగతుర్తి మే 1 నిజం చెపుతాంబడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాలవరపు లక్ష్మి నరసయ్య చేసిన సేవలు మరువలేనివని ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంకులో పాలవరపు లక్ష్మి నరసయ్య 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం వినియోగదారులను మండల జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. బంకు ఆవరణలో మొక్కలు నాటారఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతుకులపాడు గ్రామంలో మొదటి సర్పంచిగా పాలవరపు లక్ష్మీ నరసయ్య రాణించి నకిరేకల్ కేంద్రంలో వాసవి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులను విద్యలో రాణించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. అనంతరం కుమారులైన పాలవరపు సంఘమిత్ర, ఆజాద్ ,పోలవరపు సంతోష్ మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి మా నాన్నగారిని అన్నారు. తుంగతుర్తి లో బంకు స్థాపించి 40 సంవత్సరాలు అయి వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించినట్లు గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో రకమైన సేవలు పేద ప్రజలకు అందించాలని కోరారు. వినియోగదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బందారు దయాకర్ ఈగ లక్ష్మయ్య తాటికొండ సీతయ్య గోపారపు సత్యనారాయణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా సిపిఎం ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఎర్ర హరికృష్ణ గుజ్జ భాస్కర్ వివిధ సంఘాల కార్మిక సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలలో వి హెచ్ ఎస్ ఎన్ డి ప్రోగ్రాం

గరిడేపల్లి మే 1 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా కలెక్టర్ గౌరవ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గురువారం రోజు గరిడేపల్లి మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో వి హెచ్ ఎస్ ఎన్ డి ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగినది. అంగన్వాడి సెంటర్ కి వచ్చే 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు బరువులు మరియు ఎత్తులు తీయడం అదే విధంగా 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా బాలామృతము, 16 గుడ్లను ఇంటికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమము గరిడేపల్లి మండలం గరిడేపల్లి -1 అంగన్వాడి కేంద్రంలో మరియు పొనుగోడు -6 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండలం సూపర్వైజర్ పి రేవతి ఏ ఎన్ ఎం అంజలి, ఆశ ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు సరిత, శ్రీలక్ష్మి, మణి, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# నా చిన్నారి తల్లి లఘు చిత్రం విడుదల



కోదాడ, మే 01( నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో మే 1వ తేదీన ఇరుగు కిరణ్ కుమార్ దర్శకత్వంలో నిర్మించబడిన నా చిన్నారి తల్లి అను లఘు చిత్రం ను కోదాడ పిఎసిఎస్. చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా రిలీజ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి కోదాడ పట్టణానికి చెందిన చలనచిత్ర అభిమానులు, దర్శకులు, నిర్మాతలు, పట్టణ ప్రముఖులు, మహిళా సోదరీమణులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, సంగీత ప్రముఖులు, కెమెరామెన్లు, వివిధ హోదాలలను రాజకీయ ప్రముఖులు మీడియా పాత్రికేయులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈరోజు చాలా శుభదినం సంతోషకరమైన రోజు, మనము ఏనాడు భవిష్యత్తులో ఊహించిన విధంగా కోదాడ పట్టణం లో ఈ విధంగా ప్రేక్షకులకు వినోదాన్ని తక్కువ బడ్జెట్ తో ఎక్కువ ఆనందాన్ని ఇచ్చుటకు రాజకీయంగా, సామాజికంగా, సాంఘికంగా, కుటుంబ సెంటిమెంట్, పరంగా లఘు చిత్రాలను నిర్మించి కోదాడ పట్టణ ప్రజలకు అందించుటలో మన అదృష్టంగా భావిస్తూ, ఇంకా భావితరాలకు, ఉపయోగపడే లఘు చిత్రాలను నిర్మించాలని, ఈరోజు విడుదలైన నా చిన్నారి తల్లి అనే లఘు చిత్రం ఒక తండ్రికి కూతురుకు మధ్య ఉన్న ప్రేమానుబంధాన్ని ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు అందజేసి మా అందరి హృదయాలను దోచుకున్న ఈ లఘు చిత్రంలో నటించిన నటీనటులకు మా అందరి హృదయపూర్వక ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ వారు ఇంకా భవిష్యత్తులో ఎన్నో లఘు చిత్రాలు నిర్మించాలని, ఈ కోదాడ పట్టణాన్ని ఒక ఫిలిం సిటీగా తయారు చేస్తారని ముఖ్యంగా మన ప్రియ మిత్రుడు వ్యాపారవేత్త బుడిగం నరేష్ కుమార్( నాని ) నిర్మాత ఈ లఘు చిత్రంలో తండ్రి పాత్రలో తాను నటన వైభవ్యాన్ని ప్రదర్శించి మా యొక్క హృదయాన్ని కదిలించి వేసిన మహా నటుడు మన ప్రియమిత్రుడు బుడిగం నరేష్ కుమార్. వారి ఆధ్వర్యంలో ముందు భవిష్యత్తులో ఈ కోదాడ పట్టణంలో భావితరాలకు ఆదర్శప్రాయుడిగా ఆర్థికంగా, సహాయ సహకారాలు అందిస్తూ ఈ పట్టణంలో దర్శకులను, కళాకారులను, వెలికి తీసి ఈ బాహ్య ప్రపంచానికి తెలియజేస్తారని,మరియు ఈ చిత్ర దర్శకుడు ఇరుగు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో లఘు చిత్రాలు నిర్మిస్తారని, ఆ భగవంతుని యొక్క దీవెనలు, ఆశీస్సులు, వారికి ఎల్లప్పుడూ ఎల్లవేళలా ఉంటాయని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నా చిన్నారి తల్లి లఘు చిత్రంలో నటించిన నటీ, నటులు హీరో నాని నరేష్, హీరోయిన్ అనూష , బేబీ శ్రీ శ్రావ్య, బేబీ ధన్య, పీర్ సాహెబ్, వీరేంద్ర వర్మ, రఫీ సార్, వేల్పూరి, స్వాతి, వెంకటరమణ మరియు చిత్ర ప్రోత్సాహకులు పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, నిర్మాత బుడిగం నరేష్ కుమార్ ( నాని) ఆర్ కృష్ణయ్య బీసీ సంఘ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ, రోడ్డవేని శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ ప్రభాకర్ రావు, తోట్ల గురునాథం, సినీ ప్రేక్షకులు అభిమానులు, పిల్లలు, పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మకు ఘన నివాళి

హుజూర్ నగర్ మే 1 నిజం చెపుతాం న్యూస్ అంత్యక్రియల్లో పాల్గొన్న జాతీయ రాష్ట్ర నాయకులు ప్రముఖ సాయిధ సమరయోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్యకన్నమ్మ అంత్యక్రియలో గురువారం హుజూర్ నగర్ లో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని చంద్రా రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య సెల్ఫ్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున రాష్ట్రసలహాదారు,ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని,రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుస్తెల సృజన తెలంగాణ సాయుధ పోరాట అమరుడు పశ్య కన్నమ్మ సోదరుడి దొంతి రెడ్డి శంబి రెడ్డి సతీమణితిరుపతమ్మ,అఖిల భారత కిసాన్ సభజాతీయ కౌన్సిల్ సభ్యురాలదేవ భక్తుని సంధ్య పాల్గొని నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద వర్గానికి న్యాయం చేసేందుకే కన్నమ్మ కృషి చేశారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా ప్రాధాన్యత ఉన్నదంటే కామ్రేడ్



పశ్య కన్నమ్మ లాంటి నాయకత్వం వల్లనే అని పేర్కొన్నారు. ఆమె సేవలు విలువైనవని భవిష్యత్ తరాలకు మార్గదర్శకం చూపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర%శీ% మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్ కాలిపోతున్న పట్టించుకోరా...?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 01 (నిజం చెప్పుతాం) అసలే ఎండాకాలం మండిపోతున్న ఎండలతో

సహా నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ లీకేజై ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యేవారు మరి గ్రామపంచాయతీ సెక్రటరీకి చెప్పిన కూడా చేద్దాం చూద్దాం అన్నట్టుగా మాటలు మాట్లాడారు అదేవిధంగా ఎలక్ట్రిసిటీ లైన్మెన్ కి ఫోన్ చేసినా కూడా ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేసుకుని పెట్టుకున్నాడు ఆ యొక్క ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్ పేలిపోయే ప్రమాదం ఉన్న కూడా అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు గురికావాల్సిందేనా గ్రామస్తులు వాపోతున్నారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇక్కడ కాల్వ గ్రామంలో తెలంగాణ తల్లి వెనుక భాగంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఇక్కడి నుంచి తొలగించి ఊరి బయట పెట్టాలని గ్రామస్తులు కోరారు అదే క్రమంలో ఏ ఒక్క ఇంటికి బిల్లు వచ్చిన 1000 నుండి 1500 కు ఉన్న కూడా ఆ యొక్క ఇంటికి కరెంటు సరఫరా తీసివేసిన అధికారులు మరి ఇక్కడ ఇంత ప్రమాదం జరిగిన ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు కరెంట్ బిల్లు వచ్చిందంటే



చాలు ఒకటో తారీకు నుంచి పదో తారీకు లోపు కట్టకపోతే ఆ యొక్క ఇంటికి కరెంట్ కట్ చేసి వెళ్ళిపోతున్నారు ఆ యొక్క ఇంటి యజమాని ఉన్నా లేకున్నా ఎలాంటి సమాచారం లేకుండా కరెంటు మాత్రం కట్ చేసి వెళ్ళిపోతున్నారు అని గ్రామస్తులు తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి






## - లారీ బైక్ ఢీ స్పాట్ లోనే చనిపోయిన వ్యక్తి

గరిడేపల్లి మే 1 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. గురువారం రోజు జరిగిన ఈ ప్రమాదం గురించి గరిడేపల్లి ఎస్ ఐ సిహెచ్ నరేష్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం సమయంలో అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లచ్చిమళ్ళ లక్ష్మయ్య అనే సుతారి మేస్త్రి తన మోటార్ సైకిల్ పై హుజూర్ నగర్ వెళుతుండగా అప్పన్నపేట గ్రామం దాటిన తరువాత తనకు ఎదురుగా వచ్చిన లారీ డ్రైవరు తన లారీ ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వచ్చి బైక్ ను బలంగా ఢీకొనగా లక్ష్మయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుని తల్లి లచ్చిమళ్ళ సోమమ్మ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది యస్ ఐ సి హెచ్ నరేష్ తెలిపినారు. మృతుని భార్య గత 12 సంవత్సరాల క్రితం మృతి చెందినది. మృతునికి ఇద్దరు కుమారులు కలరు. పక్షం రోజులలో సుమారు కిలోమీటర్ పరిధిలో ఇది రెండవ రోడ్డు ప్రమాదం. ఏప్రిల్ 18న కారు బైక్ ఢీకొనడంతో వ్యక్తి తీవ్ర గాయాల పాల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఇప్పుడు లారీ బైక్ను ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. రోడ్డు విస్తరణ పనులు జరిగిన అనంతరం వాహనదారులు తమ వాహనాలను అతివేగంగా, అతి జాగ్రత్తగా నడపడం వల్ల ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా ఏ గంటలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అర్థం కాని పరిస్థితిలు ఏర్పడ్డాయని చెప్పవచ్చు.

# నూతన చీఫ్ సెక్రటరీ కలసిన మాజీ జడ్పీటీసీ

తలమడుగు మే 01(నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల తెలంగాణ నూతన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణరావు ను తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు తలమడుగు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి వెనుక బడ్డ ఆదిలాబాద్ జిల్లా కు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు అలాగే గతం లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేసిన సందర్భంలో గల జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్

## - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, మే 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక రేషన్ షాపులో సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని కార్పొరేటర్ ఆరాతీశారు. అనంతరం సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కార్పొరేటర్ గారు సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ



అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, లింగారెడ్డి దానయ్య, వరదరాజులు, అనిల్, విజయ్, మహంకాళి రావు, రాజేశ్వర్, చిన్న, మాధవ, శంకర్ గౌడ్,

# ఘనంగా మేడే సంబరాలు...

హుజూర్ నగర్ మే 1 నిజం చెపుతాం న్యూస్ కార్మికుల హక్కుల పరిరక్షణ ధ్యేయం జడ శ్రీనివాస్ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులులి హుజూర్నగర్ లోని వివిధ ప్రాంతాల్లో 139 మే డే సందర్భంగా ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించుకొని అనంతరం జరిగిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల కుల రక్షణ కోసమే ఏఐటీయూసీఆర్బించిందని వారి పరిరక్షణ మా ధ్యేయమని రాష్ట్రాన్ని కేంద్రాన్ని పరిపాలిస్తున్న పాలకులు చట్టాల సవరణ పేరుతో కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారని చికాగో నగరంలో కొలంబస్ లో జరిగిన పని గంటల విధానం సమ్మె కార్మికులపై పెట్టుబడిదారీ వర్గం పైశాచిక కాల్పులతో వందలాదిమంది కార్మికుల మరణించగా వారి రక్తం నుండి వచ్చినది ఎర్రజెండా ఆ జెండా పండుగ నేడు అని నేటి పాలకులు నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విద్యా వైద్యం పేదవారికి అంది పరిస్థితి లేదని ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని లేనియెడల ఈ ప్రభుత్వాల మెడలు ఉంచి సాధించుకుంటామని ఆయన అన్నారుబిల్డింగ్ వర్కర్స్ యూనియన్




జిల్లా ప్రధాన కార్యదర్శి జిట్టి ప్రసాద్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ముడుసు పాపారావు బండి భాస్కర్ పాలడుగు రాజు బొప్పనరాజు భానుమతు సైదులు పండగ ఎంకన్న జక్కుల మల్లయ్య బెల్లంకొండ రామ్మూర్తి చక్రాల వెంకటేశ్వర్లు వీరేశం బాలాజీ పంకజ.ప్రదీప్ మంగల్ సంజయతదితరులు పాల్గొన్నారు

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న అత్యద్భుత నిర్ణయం

అంబర్పేట్: మే01( నిజం చెపుతాం )మనోజ్ యాదవ్ బీజేవైఎం సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి కీలక నిర్ణయాలలో ఒకటైన జనాభా గణన మరియు కుల గణనపై భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా గర్విస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనపై తప్పుడు సమీకరణాలను ఇచ్చి బీసీ కులాలపై ప్రేమ నటిస్తూ,ముసలి కన్నీరు



కారుస్తూ నివేదిక మొత్తం తప్పుగా సమర్పించి మేము చేశామని గొప్పలు చెప్పుకుంటుంది. దానికి చెంపపెట్టుగా దేశ ప్రధాని దేశం మొత్తం మీద జనాభాతో పాటు కుల గణన చేస్తూ ఎంతో దూర దృష్టితో దేశంలో ఉన్న అట్టడుగు వర్గాలు కులాలు అభివృద్ధి కొరకు సమాజంలో ఉన్న అట్టడుగు కులాలకు కూడా ప్రభుత్వ ఫలాలు అందించే దూర దృష్టితో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంతోషం వ్యక్తపరుస్తున్నాము.

# ‘మే డే “స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడలి

## - ‘మే డే “స్ఫూర్తితో కార్మికులు ఐక్యంకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.

పాలకవీడు, మే 1(నిజం చెపుతాం న్యూస్):గురువారం పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సిఐటియు సిపిఎం జెండాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం అమలు చేయాలని కార్మిక లోకం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే పాలకవర్గం విచక్షణారహితంగా కార్మికులపై కాల్పులు జరిగిందని ఆ కాల్పుల్లో మరణించిన కార్మికులు చిందించిన రక్తంతో ఏర్పడినదే ఎర్రజెండా అని అది నేటికీ స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారుఈ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ రైతాంగం వ్యవసాయ కూలీలు కార్మికులు యువజనులు విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వాటి పరిష్కారానికి చొరవ చూపకుండా మతం కులం పేరిట రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను లేకుండా చేస్తూ వారు పబ్బం గడుపుకుంటున్నారని అన్ని వర్గాల ప్రజలు



అప్రమత్తంగా ఉండి సిపిఎం సిఐటియు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న దాంట్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ రైతు సంఘ నాయకులు ఎర్రెడ్ల మల్లారెడ్డి వడ్డే సైదయ్య మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి ఆర్లపూడి వీరభద్రం డివైఎఫ్ఐ నాయకులు నన్నెపంగా రమేష్ సిఐటియు%చీఱ% నాయకులు భవన నిర్మాణ సంఘం నాయకులు వేముల రామయ్య నాగరాజు గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు వెంకటి వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారుగా పోరాడలి

# స్వర్గీయ సూదిని నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల మే 01(నిజం చెపుతాం):షమాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని కొండల్ రెడ్డి తండ్రి సూదిని నరసింహారెడ్డి మరణం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తదుపరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు నాయకులు సురేందర్ రెడ్డి మాడ్గుల గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, సూదిని వెంకటరెడ్డి తదితరులు నివాళులు అర్పించారు



# పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం...



గండిపేట్, మే1 (నిజం చెపుతాం): కాశ్మీర్ పహల్ గావ్ లో కాల్పులు జరిపిన ఉగ్రవాదులను ఉరితీయాలని గోల్కొండ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గంపల సతీష్ అన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత ఆధ్వర్యంలో లంగర్ హౌస్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ టెర్రరిస్టులను నామరూపాలు లేకుండా భారతదేశం దాడులు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పూర్ణచందర్రావు, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, మిన్ను జస్వాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

